సాక్షి 24|7
కర్నూలు
బుధవారం 23-8-2017

పోలింగ్ సమయం	: ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు
పోటీలో ఉన్న అభ్యర్థులు	: 15 మంది
మొత్తం ఓటర్లు	: 2,18,858
పురుషులు	: 1,07,778
మహిళలు	: 1,11,018
ఇతరులు	: 62
పోలింగ్ కేంద్రాలు	: 255
అత్యంత సమస్యాత్మకం	: 141
సమస్యాత్మకం	: 74



ఈవీఎంలతో పోలింగ్ కేంద్రానికి బయలుదేరిన మహిళా ఉద్యోగి

నిర్భయంగా ఓటెయ్యండి

- నంద్యాల ఓటర్లకు కలెక్టర్ పిలుపు
- అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం కల్పించామని వెల్లడి

3లో

పోలింగ్ నేడే



నంద్యాలలోని డిగ్రీ కళాశాలలో పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

నంద్యాల ఉపపోరుకు సర్వం సిద్ధం

- భారీగా పోలీసు బలగాల మోహరింపు
- స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటెయ్యాలని అధికారుల సూచన
- ఓటెవరికి వేశారో ఇతరులెవరికీ తెలియదు
- ఓటరు మాత్రమే చూసుకునే అవకాశం

నంద్యాల/కర్నూలు(అగ్రికల్చర్): ఇన్నాళ్లు ప్రచారాలతో హోరెత్తిన నంద్యాల.. నేడు ఓటింగ్‌తో పోటెత్తనుంది. ఉప ఎన్నికలో కీలక ఘట్టమైన పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉప ఎన్నికను అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా

మిగతా 3వ పేజీలో ▶

మాడవీధులకు మోక్షమెన్నడు?



- రూ. 2.84 కోట్లతో టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి
- మార్కింగ్ ఇచ్చినా పనులు మొదలు కాని వైనం
- వర్షం పడితే రహదారులు బురదమయం
- అవస్థలు పడుతున్న భక్తులు

2లో

కొట్టుకున్న టీడీపీ నేతలు!

3లో

సంచార చికిత్సకు సుస్తీ

6లో

- ఆశాలకు రూ.35లక్షల బకాయి
- అరకొరగా మందుల పంపిణీ

భద్రత కట్టుదిట్టం



పోలింగ్ విధులకు సిద్ధంగా ఉన్న స్పెషల్ పార్టీ పోలీసులు

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్‌కు పోలీస్ భద్రత కట్టుదిట్టం చేశారు. కర్నూలుతో పాటు వైఎస్సార్ జిల్లా, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం జిల్లాల నుంచి సిబ్బందిని రప్పించారు. దాదాపు 40 మంది డీఎస్పీలు, 150 మంది సీఐలు, 350 మంది ఏఆర్ సిబ్బంది, 20 ప్లటూన్ల ఏపీఎస్పీ, 8 ప్లటూన్ల కేంద్ర బలగాలతో పాటు 50 స్పెషల్‌పార్టీ బృందాలను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నారు. పోలీసు శాఖ తరపున ఎన్నికల అబ్జర్వర్‌గా డేవిడ్‌సన్‌ను నియమించారు. రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్, డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్, ఎస్పీ గోపినాథ్ జట్టి నంద్యాలలోనే ఉండి పరిస్థితులను సమీక్షిస్తున్నారు. నంద్యాల టౌన్ ఇన్‌చార్జ్‌గా చిత్తూరు ఎస్పీ రాజశేఖర్‌బాబు, నంద్యాల రూరల్ ఇన్‌చార్జ్‌గా విశాఖపట్టణం ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, గోస్పాడ్ ఇన్‌చార్జ్‌గా ప్రకాశం ఎస్పీ సత్య ఏసుబాబుకు బాధ్యతలు అప్పగించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా కోసం వీడియో, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు.

ఎన్నికల కమిషన్ హెల్ప్‌లైన్ నంబర్:
9223166166
(ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ నంబర్‌కు ఎస్ఎంఎస్ చేయొచ్చు.)

మాడ వీధులకు మోక్షమెన్నడు?

- రూ. 2.84 కోట్లలతో టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి
- మార్కింగ్ ఇచ్చినా పనులు మొదలు కాని వైనం
- వర్షం పడితే రహదారులు బురదమయం
- అవస్థలు పడుతున్న భక్తులు



ఆలయం చుట్టూ అంతర్గత రహదారి దుస్థితి

మహానంది:

రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మహానంది క్షేత్రంలో మాడ వీధుల అభివృద్ధికి ఇంకా గ్రహణం వీడటం లేదు. నిధులు విడుదలై, టెండర్లు పూర్తయినా పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారు. ఆలయం చుట్టూ ఉన్న అంతర్గత రహదారులు చిన్న పాటి వర్షానికి బురదమయంగా మారి వాహనాలు వెళ్లాలన్నా, భక్తులు నడవాలన్నా కష్టంగా ఉంది. ముఖద్వారం ముందే వర్షపునీరు నిలుస్తుండటంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. మహానందిలో నిర్మింపతలపెట్టిన మాడవీధుల నిర్మాణానికి రూ. 2.84 కోట్లు ఖర్చు చేయనున్నారు. 40 అడుగుల సీసీ రోడ్డు, మాడవీధుల నిర్మాణాలకు ఆరు నెలల క్రితం మహానంది దేవస్థానంలో టెండర్లు నిర్వహించారు. వీటిలో పలువురు కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయగా దేవాదాయశాఖ నిబంధనల మేరకు హైదరాబాద్‌కు చెందిన సుధాకర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ వారికి పనులు దక్కాయి. తిరిగి వీరి టెండరు వివరాలను మహానంది దేవస్థానం అధికారులు అప్రూవల్‌కు కమిషనర్ కార్యాలయానికి పంపించారు. కమిషనర్ ఆమోదం పొందిన తర్వాత ఇటీవల సుమారు 20 రోజుల క్రితం అగ్రిమెంటు సైతం పూర్తి అయింది. వీటితో పాటు దేవాదాయశాఖ కర్నూలు జిల్లా డీఈ శ్రీనివాసప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పది రోజుల క్రితం మహానంది దేవస్థానానికి వచ్చి మాడవీధుల నిర్మాణాలకు మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా కన్సల్టెంటులను తీసుకునివచ్చి మార్కింగ్ సైతం ఇచ్చారు. ఆలయం చుట్టూ ఉన్న దారి వెంట జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేసి మాడవీధుల నిర్మాణాన్ని మొదలు పెట్టాల్సి ఉంది. అయితే నేటి వరకు మాడవీధుల నిర్మాణం ప్రారంభం కాక పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

అసిస్టెంటు ఇంజనీర్ పోస్టు ఖాళీ:

మహానంది దేవస్థానంలోని కీలక విభాగాల్లో ఇంజనీరింగ్ శాఖ ప్రధానమైనది. మహానంది దేవస్థానం అసిస్టెంటు ఇంజనీర్‌గా పనిచేస్తున్న మురళీధర్‌రెడ్డి శ్రీకాళహస్తి క్షేత్రానికి బదిలీ అయ్యారు. దీంతో నెలరోజుల నుంచి అసిస్టెంటు ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉంది. మహానంది క్షేత్రంలో ఏ అభివృద్ధి పని జరగాలన్నా ఏఈ కీలకం. కానీ ఇంతవరకు ఆ పోస్టును దేవాదాయశాఖ ఉన్నతాధికారులు భర్తీ చేయకపోవడం విశేషం. జిల్లా దేవాదాయశాఖ డీఈ శ్రీనివాసప్రసాద్ ఆధ్వర్యంలో మార్కింగ్, ప్లానింగ్ ఇచ్చినా నేటికీ పనులు మొదలు కావడం లేదు.

కట్‌స్టోన్ ఫ్లోరింగ్ పనుల పర్యవేక్షణ మహానందీశ్వరుడికే ఎరుక:

మహానంది దేవస్థానంలో మొదటిప్రాకారం లోపల ఆలయం చుట్టూ కట్‌స్టోన్ ఫ్లోర్ పనులు జరుగుతున్నాయి. దేవస్థానం అసిస్టెంటు ఇంజనీర్ లేకపోవడంతో వాటి పర్యవేక్షణ కరువైంది. రూ. 71 లక్షలతో చేపడుతున్న పనుల ప్రారంభం రోజే దేవాదాయశాఖ ఈఈ పుల్లయ్య, ఇతర అధికారులు రాయి నాణ్యతగా లేదని చెప్పినా అవే రాళ్లను ఉపయోగించి పనులు చేస్తుండటంతో పలు విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టు పనుల్లో రాజకీయ జోక్యం ఉండటంతో నేతలు ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకుని వచ్చి పనులు జరిగేలా ఒత్తిడి తీసుకుని వచ్చినట్లు సమాచారం.

వర్షం వస్తే అంతే..



మహానంది క్షేత్రంలో రహదారులు సరిగా లేక కొద్దిగా వర్షం వస్తే చాలు వర్షపు నీరు నిలిచి, పందులు సంచరిస్తూ అపరిశుభ్రత వాతావరణం నెలకొంటోంది. పందులు స్వైరవిహారం చేస్తాయి. దర్జాగా ముఖద్వారం నుంచి వెళ్లడం, భక్తుల మధ్యనే తిరగడం కనిపిస్తాయి. ఆలయం, ముఖద్వారం, రథమండపం వద్ద గుంపులు, గుంపులుగా తిరుగుతూ భక్తులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.

త్వరగా మొదలు పెట్టేలా చూస్తాం

సీసీ రోడ్డు, మాడవీధుల నిర్మాణానికి పది రోజుల క్రితమే మార్కింగ్ ఇచ్చాం. కన్సల్టెంటును పిలిచి పూర్తి ప్లానింగ్ రూపొందించాం. మాడవీధుల నిర్మాణం విషయంపై సోమవారం సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడాం. దేవస్థానం అధికారులతో చర్చించి పనులు త్వరగా మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటాం. – **శ్రీనివాస ప్రసాద్, దేవాదాయశాఖ జిల్లా డీఈ**

ప్రజాసాధికార సర్వే వంద శాతం పూర్తి చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్‌ఏ అనిల్ చంద్ర పునీత

కర్నూలు(అగ్రికల్చర్): ప్రజాసాధికార సర్వేను వందశాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ (సీసీఎల్ఏ) అనిల్‌చంద్ర పునీత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 28 నుంచి తహసీల్దారు, మున్సిపల్ కమిషనర్ల కార్యాలయాల్లోను, మీసేవా కేంద్రాల్లోను ప్రజా సాధికార సర్వే కింద వివరాలు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకాలను ఇక నుంచి మీసేవ కేంద్రాల నుంచి తీసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల నుంచి వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు నుంచి డీఆర్‌ఓ గంగాధర్‌గౌడు, సర్వే ఏడీ చిన్నయ్య, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి వెంకటరాయణ, సెక్షన్ సూపరింటెండెంట్లు శ్రీనాథ్, ప్రియదర్శిని, వెంకటేశ్వర్లు, బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





పోలింగ్ విధులను కేటాయిస్తున్న ఆర్డీఓ ప్రసన్న వెంకటేష్





ఎన్నికల సిబ్బందికి ఈవీఎం పనితీరును వివరిస్తున్న దృశ్యం, చంటిబిడ్డతో విధులకు వచ్చిన ఉద్యోగిని

పోలింగ్ నేడే



పోలింగ్ కేంద్రానికి చేరిన ఈవీఎం, వీవీప్యాట్ మిషన్లు

▶ మొదటి పేజీ తరువాయి

తీసుకున్నాయి. దీంతో రాష్ట్రం యావత్తు నంద్యాల వైపు ఆసక్తిగా చూస్తోంది. నేటి (బుధవారం) ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. సాయంత్రం ఆరులోపు క్యూలో ఉన్న వారందరినీ ఓటు వేసేందుకు అనుమతిస్తారు. పోలింగ్ నేపథ్యంలో భారీ ఎత్తున పోలీస్ బలగాలను మోహరించారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. మొదటి సారిగా వినియోగిస్తున్న వీవీప్యాట్ యంత్రాలపై అపోహలు వద్దని, ఓటె వరికి వేశారో ఇతరులెవరూ తెలుసుకునే అవకాశమే లేదని స్పష్టం చేస్తున్నారు. ఓటరు మాత్రమే ఏడు సెకన్ల పాటు చూసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

2,18,858 మంది ఓటర్లు

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 2,18,858 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,07,778, మహిళా ఓటర్లు 1,11,018, ఇతరులు 62 మంది ఉన్నారు. ఈ ఓటర్లలో 40శాతం మంది యువ ఓటర్లే కావడం గమనార్హం. 18 నుంచి 35 ఏళ్లలోపు ఓటర్లు 85వేల మంది ఉన్నారు. వీరి ఓట్లే ఈ ఉప ఎన్నికలో కీలకం కానున్నాయి. ఓటర్ల స్లిప్‌లు అందని వారు తగిన గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో నీటి వసతి కల్పిస్తున్నారు. దివ్యాంగులు ఓటు వేసేందుకు వీలుగా ర్యాంప్‌లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 141 అత్యంత సమస్యాత్మకమైనవిగా, 74 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. పోలింగ్ సరళిని లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు పరిశీలించనున్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ఫిర్యాదు చేయాలని, 25 మందితో కూడిన సాంకేతిక బృందాన్ని రప్పించామని, వీరంతా ఆర్‌డీఓ, మున్సిపల్, గోస్పాడు, నంద్యాల తహసీల్దార్ కార్యాలయాల్లో ఉంటారని అధికారులు తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టి తెలిపారు. నంద్యాలలో ఉండే సిబ్బందితో పాటు ఎస్పీలు, డీఎస్పీలు, ఎస్‌ఐలు, సీఐలు, ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్లతో పాటు ఇతర జిల్లాల పోలీస్ సిబ్బంది, పారామిలటరీ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బాడీ ఓన్, సీసీ, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచుతున్నారు.



నంద్యాలలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల పనితీరును కమాండ్ కంట్రోల్ రూములో పరిశీలిస్తున్న ఐజీ ఇక్బాల్ తదితరులు

ముఖ్యమైన అధికారుల ఫోన్ నంబర్లు

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు హిమాన్స్ జ్యోతి చౌదరి సెల్ నంబరు 9704009097, వ్యయ పరిశీలకుడు ముకాంబికేయన్ 70329 49977, పోలీసు పరిశీలకుడు డేవిడ్‌సన్ 99892 23650, రిటర్నింగ్ అధికారి సెల్ నంబరు 89788 40011.

ప్రధాన పోటీ వైఎస్సార్‌సీపీ, టీడీపీ మధ్యనే..

నంద్యాల ఉప ఎన్నిక బరిలో 15 మంది అభ్యర్థులు ఉన్నారు. అయితే.. వైఎస్ఆర్‌సీపీ, టీడీపీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. అధికార పార్టీకి ఓటమి భయం పట్టుకోవడంతో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీలు నోటిఫికేషన్‌కు ముందు నుంచే నంద్యాలలో మకాం పెట్టారు. ఎన్నికల ప్రచారం ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6గంటలతో ముగిసింది, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇతర జిల్లాలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు జిల్లా వదలి వెళ్లాల్సి ఉంది. కానీ నంద్యాల నియోజకవర్గానికి చేరువలోనే మకాం వేసి ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను వేగవంతం చేసినట్లు సమాచారం.

ఓటరు స్లిప్ లేకుంటే..



కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల నియోజకవర్గంలో 2,03,155 మందికి మాత్రమే ఓటరు స్లిప్‌లను పంపిణీ చేశారు. మిగిలిన 15,703 మందిని అబ్సెంట్, సిఫ్టెడ్, డెత్ (ఏఎస్‌డీ)లిస్ట్‌లో పెట్టారు. ఈ లిస్ట్‌లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపాల్సి ఉంటుంది. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, హెల్త్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాసుపుస్తకం, పాస్‌పోర్టు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ జాబ్ కార్డు, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, ఉద్యోగులయితే సంబంధిత అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డు, విద్యార్థులయితే విద్యాసంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు.. వీటిలో ఏదో ఒకటి చూపి ఓటు వేయొచ్చు.

నిర్భయంగా ఓటెయ్యండి



ఈవీఎంను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రశాంత వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. వీవీ ప్యాట్ వల్ల రహస్య ఓటింగ్‌కు ఎటువంటి భంగం వాటిల్లదని, కేవలం ఓటరు ఎవరికి వేశారో, అది వారికే పడిందా అనే దాన్ని ఏడు సెకండ్ల పాటు చూసుకునేందుకే దీన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటు ఎవరికి వేసిందీ సదరు ఓటరుకు తప్ప ఇతరులకు తెలిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి స్లిప్ లేని వాళ్లు ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపి ఓటు వేయవచ్చని వివరించారు. పోలింగ్ నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, లైవ్ వెబ్ క్యాస్టింగ్‌తో పాటు వీడియోగ్రఫీ కూడా చేయిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్‌లో లైవ్ ద్వారా పోలింగ్ పరిశీలనకు ప్రత్యేక ఏర్పాట్లు

నంద్యాల నియోజకవర్గంలో జరిగే పోలింగ్ ప్రక్రియను అనుక్షణం లైవ్ ద్వారా పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 10 కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ఒక్కో సిస్టం ద్వారా 25 కేంద్రాల్లో పోలింగ్ సరళి, అక్కడ జరిగే సంఘటనలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇస్తారు. లైవ్ టెలికాస్ట్‌ను చూసేందుకు ప్రత్యేక స్క్రీన్‌లు సైతం ఏర్పాటు చేశారు.

బరిలో ఉన్నది వీరే..

నూనెపల్లె: నంద్యాల ఉప ఎన్నిక బరిలో 15 మంది అభ్యర్థులు నిలిచారు. వారి వివరాలు

అభ్యర్థి పేరు	పార్టీ
ఎస్. చంద్రమోహన్ రెడ్డి (శిల్పా మోహన్‌రెడ్డి)	వైఎస్ఆర్‌సీపీ
భూమా బ్రహ్మానంద రెడ్డి	తెలుగుదేశం పార్టీ
రావు సుబ్రమణ్యం	నవతరం పార్టీ
షేక్ మహబూబ్ బాషా	అన్న వైఎస్ఆర్ పార్టీ
గాజుల అబ్దుల్ సత్తార్	బి.సి. యునైటెడ్ ఫ్రంట్
భవనాశి పుల్లయ్య	రాయలసీమ పరిరక్షణ సమితి
ఎం.నాగ నవీన్	స్వతంత్ర
గడ్డం అబ్దుల్ ఖాదర్	ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
రాఘవేంద్ర	సమాజ్‌వాదీ
రఘునాథ్ రెడ్డి	స్వతంత్ర
సంగ లక్ష్మీకాంత రెడ్డి	స్వతంత్ర
రెడ్డెప్ప వల్లెగట్ల	రాజ్యాధికార పార్టీ
భూపనపాడు నరసింహులు	స్వతంత్ర
బాల సుబ్బయ్య	స్వతంత్ర
పి. గురవయ్య	స్వతంత్ర

రేపు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కర్నూలు(లీగల్): 2012 సంవత్సరం నాటి పెండింగ్ కేసుల సత్వరం పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సడలించాలనే డిమాండ్‌తో ఈనెల 24వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్.చాంద్‌బాషా, సి.వి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అత్యవసర సమావేశం నిర్వహించి ఈ మేరకు తీర్మానించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఈనెల 23, 24 తేదీల్లో తమ విధులను బహిష్కరించి నిరసన తెలపాలని నిర్ణయించాయని, కానీ కర్నూలులో ఈనెల 24న మాత్రమే విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారం పేరుతో న్యాయవాదులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందన్నారు.

కొట్టుకున్న టీడీపీ నేతలు!

- భూమా సన్నిహితుడికి, మరో నేతకు మధ్య మాటకు మాట
- నువ్వెంతంటే నువ్వెంతంటూ సవాళ్లు.. వాగ్వాదం పెరిగి కొట్టుకున్న వైనం!
- అధికారపార్టీలో తారస్థాయికి చేరిన విభేదాలు.. తీవ్రమైన గ్రూపు తగాదాలు

సాక్షి ప్రతినిధి, కర్నూలు: అధికారపార్టీలో నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటివరకు తిట్టుకునేందుకు పరిమితమైన ఈ విభేదాలు తాజాగా కొట్టుకునే స్థాయికి చేరినట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం భూమా సన్నిహితుడికి, హోటల్ నడుపుకునే మరో నేతకు మధ్య మాట మాట పెరిగి ఏకంగా కొట్టుకునేదాకా వెళ్లినట్టు సమాచారం. పార్టీకి ఎవ్వరూ పనిచేయట్లేదని, ఎవరికివారు వచ్చిన సొమ్మును కాజేస్తున్నారంటూ చేసిన వ్యాఖ్యలతో ఇద్దరి మధ్య రగడ మొదలైంది. నువ్వెంతంటే.. నువ్వెంతంటూ ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగి కొట్టుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఏవీ సుబ్బారెడ్డి, మంత్రి అఖిలప్రియ మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పు మాదిరి ఉండగా.. తాజాగా గంగుల ప్రతాపరెడ్డి చేరికతో టీడీపీలో గ్రూపు తగాదాలు మరింత ముదిరాయి. గంగుల చేరిక పట్ల ఒకవైపు మంత్రి అఖిలప్రియ తీవ్ర అసంతృప్తితో ఉండగా.. మరోవైపు ఎస్పీవై రెడ్డి వర్గం సైతం గుర్రుమంటోంది. ఇన్నాళ్లు తమను ఉపయోగించుకుని ఇప్పుడు ఎంపీ సీటు కోసం వేరేవారిని తెస్తున్నారని ఎస్పీవై రెడ్డి వర్గం లోలోపల రగిలిపోతోంది. అదే సమయంలో ఏజెంట్ల నియామకం విషయంలో అఖిలప్రియకు, ఎస్పీవై రెడ్డి వర్గానికి మధ్య కూడా విభేదాలు ప్రారంభమయ్యాయ. ఇదిలా ఉంటే నేషనల్ కాలేజీ అధినేత ఇంతియాజ్ చేరిక పట్ల విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి అలకబూనారు. ఈ పరిస్థితుల్లో పార్టీలో ఎవ్వరూ ఎవరినీ గౌరవించుకునే పరిస్థితి లేకుండా పోయింది. నేతల మధ్య తీవ్ర విభేదాల నేపథ్యంలో ఉప ఎన్నికలో వారంతా ఎవరికి వారుగా వ్యవహరించే వీలుందనే భావన వ్యక్తమవుతోంది.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి–క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

ఆర్టీసీ ఎంక్వైరీ

కర్నూలు	08518 257082
ఆదోని	08512 253935

కొరియర్ సర్వీసులు

ఏఎన్ఎల్ పార్శిల్‌సర్వీస్	257289
సిటీ కొరియర్స్, గాంధీ నగర్	227088
డీటీడీసీ హెడ్ ఆఫీస్, న్యూ బస్టాండ్	258534
ఫస్ట్ ఫ్లైట్ కొరియర్స్, కల్లూరు రోడ్	325211
ప్రొఫెషనల్ కొరియర్స్, హెడ్ ఆఫీస్	257236
సంచార్ కొరియర్స్, హెచ్‌డీసీటీ కాంప్లెక్స్	220917
ది భారత్ కొరియర్స్	99497 61608
ది ఎక్స్‌ప్రెస్ కొరియర్స్, బళ్లారి రోడ్	325441
వీఆర్‌ఎల్ కొరియర్స్, పార్క్ రోడ్	93463 43959

గ్యాస్ ఏజెన్సీస్

విజయ గ్యాస్(హెచ్.పి.సి)	220483
వెంకటేశ్వర గ్యాస్ (బిపిసి)	221316
నిర్మల గ్యాస్ (బిపిసి)	240667
పద్మావతి గ్యాస్ (హెచ్‌పిసి)	271762
భాగ్యలక్ష్మి గ్యాస్ (బిపిసి)	274099
సదానందీశ్వర గ్యాస్ (బిపిసి)	255316

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్స్ఛేంజ్	252198
కలెక్టరేట్ ఎక్స్ఛేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్స్ఛేంజ్	232198
బి–క్యాంప్ ఎక్స్ఛేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్స్ఛేంజ్	242198
ఎస్ఏపీ క్యాంపు ఎక్స్ఛేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

తపాలా సేవలు

సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ :	289201, 289202
కర్నూలు హెడ్ పోస్టాఫీస్:	289205
బి క్యాంప్ పోస్టాఫీస్:	289234
ఎన్.ఆర్‌పేట పోస్టాఫీస్ :	289220
ఎస్ఎపి క్యాంప్ పోస్టాఫీస్:	289244

మున్సిపల్ సర్వీసులు

కమిషనర్	81062 28899
శానిటేషన్	98499 08474
ఇంజనీరింగ్	98499 08473
టౌన్ ప్లానింగ్	98499 08492
హెల్త్ ఆఫీసర్	98499 08482
వాటర్ సప్లై ఫిర్యాదు (పంప్‌హౌస్)	250107
స్విమ్మింగ్ పూల్(ప్రతి సోమవారం సెలవు)	225419
పురావస్తు ప్రదర్శన శాల (ప్రతిశుక్రవారం సెలవు)	279708

(**సమయం** : ఉ.10.30 నుంచి సా.05.00 వరకు)

ఫంక్షన్ హాల్స్

మెగా సిరి ఫంక్షన్ హాల్, నంద్యాలరోడ్డు, కర్నూలు	9440288849
ఇంపిరియల్ గార్డెన్స్ సుంకేసుల రోడ్, కర్నూలు	9030961373
పరిణయ ఫంక్షన్ హాల్, మౌర్యా ఇన్ కాంప్లెక్స్	224999
బిఎఎస్ ఫంక్షన్ హాల్ (ఎసి),ఎస్టీబిసి కాలేజి ఎదురుగా	225601
దేవి ఫంక్షన్ ప్యారడైజ్, నంద్యాల రోడ్డు	271410
ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్	242211, 98493 50562, 94402 25503
కన్యకాపరమేశ్వరీ టెంపుల్, పూలబజార్ దగ్గర	241906, 241900
లక్ష్మీ ఫంక్షన్ హాల్, అబ్బాస్ నగర్	92478 97317
లక్ష్మీ వెంకటేష్ ఫంక్షన్ హాల్, బి క్యాంప్	229870
లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్, సుంకేసుల రోడ్	220620
పద్మ శాలి ఫంక్షన్ హాల్, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా,	270530, 233814
రత్న కేశవ కల్యాణ మండపం, కంట్రోల్ రూం దగ్గర,	99081 48225
ఎస్ఎల్ఎన్ గార్డెన్స్, మాసా మసీద్ ఎదురుగాసుంకేసుల రోడ్	93978 90472
శకుంతల కళా మందిర్ (ఫంక్షన్ హాల్), నంద్యాల రోడ్డు,	273444
శ్రీ సంతోషి కల్యాణ సదన్, నందికొట్కూరు రోడ్డు,	275450, 99892 40822
టిటిడి కల్యాణ మండపం, సి క్యాంప్	229735
వెంకట చలపతి కల్యాణ మండపం, షరాఫ్ బజార్	246375, 244287
వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపం, వెంకట రమణ కాలనీ,	251042.
విక్టోరియా ఫంక్షన్ హాల్, క్రిష్ణా నగర్,	230281
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మండపం, బాలాజీ నగర్	252388
నేషనల్ ఫంక్షన్ హాల్	93940 84259
ఎన్.వీ.ఎస్. కల్యాణమండపం,(రాధాకృష్ణ టాకీస్ పక్కన)	
నెహ్రూ రోడ్డు, కర్నూలు	99663 58566, 94402 32726
రావూరి గార్డెన్ ఫంక్షన్ హాల్, రాఘువేంద్ర నగర్, కర్నూలు :	98666 98559.
సూర్య మిని కళ్యాణ మండపం, అశోక్ నగర్	254232, 98858 13662
హెవెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్, ఉల్చాల రోడ్, కర్నూలు	9640157177
వీజేఆర్ కన్వెన్షన్ ఎ/సి హాల్,కట్టమంచి రెసిడెన్షియల్ స్కూల్, కర్నూలు.	7095577773
ఏ టూ జెడ్ ఫంక్షన్‌హాల్, స్టాంటన్‌పురం	9177931500
నేహా గార్డెన్ ఫంక్షన్ హాల్, జొహరాపురం రోడ్డు, కర్నూలు	9703366810
వీవీఎస్ ఫంక్షన్‌హాల్,గుత్తిరోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, కర్నూలు	9866252992
కర్నూలు కన్వెన్షన్ సెంటర్,బాలాజీనగర్,స్టాంటన్‌పురం	8919708487

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(బుధవారం) ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అవుట్ పేషెంట్స్ (ఓపీ)కు వైద్యసేవలు అందిస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రంగనాథ్
14	జనరల్ సర్జరీ	శ్రీహరి
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	మాణిక్యరావు
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రామ్‌ప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ)	శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాదులు)	వెంకటేశ్వర్లు
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరోసర్జరీ	రామాంజులు
26	నెఫ్రాలజి	జిక్కి
24	పల్మనాలజి(ఊపిరితిత్తులు)	శైలజ

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 3199	రూ. 4537
పొద్దుతిరుగుడు	రూ. 2088	రూ. 2088
ఆముదం	రూ. 4168	రూ. 4188
ఉల్లి	రూ. 1200	రూ. 2300
శనగలు	రూ. 4330	రూ. 4330
కందులు	రూ. 3677	రూ. 4070

ఫోన్ నం : 257204, 257661


ఆదోని

పత్తి	రూ.4458	రూ.5619
వేరుశనగ	రూ.2880	రూ.4819
పొద్దుతిరుగుడు	రూ.2751	రూ.3101

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699

ఫోన్: 08512–252620

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు–	15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం –	200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం –	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గరిష్టం కనిష్టం

35.6°/24.8°

34.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099



మట్టి గణపయ్యకు జై

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని చిత్తారివీధిలో ఉన్న కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ఈకో ఫ్రెండ్లీ గణేష్ ప్రతిమలను తయారు చేశారు. మట్టి వినాయకులను పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దామని నినదిస్తూ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. రసాయనంతో తయారు చేసిన విగ్రహాలతో కలిగే అనర్థాల గురించి వివరించారు.





మట్టి వినాయక ప్రతిమలను చూపుతున్న విద్యార్థులు

టీజీబీ యూత్ ఆధ్వర్యంలో..



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న టి.జి.భరత్

కర్నూలు(టౌన్) : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని టీజీబీ యూత్ అధ్యక్షుడు టి.జి.భరత్ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక రాంబొట్ల దేవాలయం, కాళికాంబ దేవాలయం, మేడమ్ వారి సత్రం, శ్రీరామాలయం టీజీబీ కళ్యాణ మండపం, గంగమ్మ ఆలయ ప్రాంతాల్లో వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయకుల విగ్రహాలనే వాడాలన్నారు. కార్యక్రమంలో టీజీబీ యూత్ నాయకులు శేషగిరి శెట్టి, తిరుపాల్ బాబు, విఠల్ శెట్టి, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న నీళ్ల ట్యాంకు వద్ద బుధవారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు శ్రీ వాసవి ఏజెన్సీస్ ప్రొప్రైటర్ శేషఫణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గోదావరి పాలిమర్స్ సహకారంతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విగ్రహాల పంపిణీ జరుగుతుందన్నారు.

ఎన్ఎస్ఎస్‌పై విద్యార్థులకు అవగాహన

కర్నూలు(ఆర్‌యూ) : విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో ఉంటే సేవా దృక్పథం అలవడుతుందని ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం.ఆర్.సి.మోహన్ రావు అన్నారు. ఎస్టీబీసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మనోరమ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మోహన్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.ఆర్.డి.సజీవరాజు, వైస్ ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకులు డాక్టర్ ఇందిర, విద్యాగోదావరి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు స్థల పరిశీలన



వాణిజ్య నగర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు

కర్నూలు (టౌన్): నగరంలో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు మంగళవారం నగరపాలక సంస్థ అధికారులు స్థల పరిశీలన చేశారు. స్థానిక ఉల్లాల రోడ్డులోని పార్కు, వాణిజ్యనగర్ పార్కు, ప్రజాశక్తి సమీపంలోని ప్రాంతాలను నగరపాలక కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథ్‌రెడ్డి పరిశీలించారు. తక్కువ ధరలోనే పేద, మధ్యతరగతి ప్రజలకు ఆహారం అందించాలన్న ఉద్దేశంతో అన్నక్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ రాజశేఖర్, పట్టణ ప్రణాళిక విభాగం అడిషనల్ సిటీ ప్లానర్ శాస్త్రి షణ్ముం పాల్గొన్నారు.

డిప్యూటీ పోస్టుమాస్టర్ దాతృత్వం



సుకన్య ఖాతా పుస్తకాన్ని బాలిక తల్లికి అందజేస్తున్న పోస్టల్ అధికారులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలు ప్రధాన తపాలా కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎద్దుల డేవిడ్ నగరానికి చెందిన ముగ్గురు పేద బాలికల పేరిట సుకన్య సమృద్ధి యోజన ఖాతాను ప్రారంభించారు. ఒక్కొక్కరి ఖాతాలో రూ. వెయ్యి చొప్పున డబ్బు జమ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఖాతాలకు సంబంధించిన పాస్‌బుక్‌లను పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు మంగళవారం బాలికల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎద్దుల డేవిడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక సిబ్బంది లలిత, కృష్ణవేణి, మద్దిలేటిరెడ్డి, కల్లూరు ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.బాషా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లు అయిన కనీస వేతనం, ఉద్యోగ భద్రతపై కేంద్రం ప్రభుత్వం స్పందించి వాటిని నెరవేర్చాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ రాష్ట్ర అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వరప్రసాద్ కోరారు. అలాగే తపాలా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తపాలా ఉద్యోగుల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పోస్టల్ ఉద్యోగులు సమ్మె నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం స్థానిక కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను విడనాడాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్‌పీఈ పీ3 కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, ఎన్ఎఫ్‌పీఈ నాయకులు సురేంద్రబాబు, కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

సంచార చికిత్సకు సుస్తీ!

మారుమూల గ్రామాల్లో ఉండే రోగులకు సైతం మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 104 సంచార వాహనాలను ఏర్పాటు చేశారు. నెలకోసారి ప్రతి పల్లెకు వెళ్లి పేద ప్రజలకు ఉచితంగా మందులు, వైద్యపరీక్షలు నిర్వహించేవి. వైఎస్ఆర్ తదనంతరం ఈపథకానికి తూట్లు పడ్డాయి. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ 104 వాహనాలను చంద్రన్న సంచార చికిత్సా వాహనాలుగా పేరు మార్చి వాటిని ప్రైవేట్ పరం చేసింది. నాటి నుంచి వివిధ కారణాలతో గర్భిణులు, బాలింతలు, రోగులకు సంచార వైద్యం సరిగ్గా అందని పరిస్థితి.

- ఆశాలకు రూ.35లక్షల బకాయి
- గర్భిణులు, బాలింతలకు అందని వైద్యం
- అరకొరగా మందుల పంపిణీ
- మూలనపడ్డ విలువైన పరికరాలు
- మొరాయిస్తున్న వాహనాలు



ఈసీజీ పరికరం



ఉపయోగించని మైక్రోస్కోప్



ఆదోనిలో మొరాయిస్తున్న సంచార చికిత్స వాహనాన్ని తోస్తున్న స్థానికులు

కర్నూలు(హాస్పిటల్):

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఏప్రిల్‌లో 104 వాహనాలను చంద్రన్న సంచార చికిత్సా వాహనాలుగా పేరు మార్చి జిల్లాలో ప్రారంభించింది. గతంలో వీటిని ప్రభుత్వమే నిర్వహించేది. ఎందుకో తెలుగుదేశం ప్రభుత్వం పిరమిల్ స్వాస్థ్య సంస్థకు అప్పగించింది. ప్రస్తుతం జిల్లాలో 20 చంద్రన్న సంచార చికిత్సా వాహనాలు తిరుగుతున్నాయి. ప్రతి వాహనంలో డాక్టర్, ఫార్మాసిస్టు, ల్యాబ్‌టెక్నీషియన్, నర్సు, డ్రైవర్ ఉంటారు. ప్రతి నెలా ఈ వాహనాలు జిల్లాలోని 976 గ్రామాలు తిరగాల్సి ఉంది. వాహనం ఒక్క రోజు నడిపినందుకు గాను ఆ సంస్థకు ప్రభుత్వం రూ.10వేలు నిర్వహణ ఖర్చుల కింద మంజూరు చేస్తుంది. ఈ మొత్తంతో వైద్యులు, సిబ్బంది జీతాలు ఆ సంస్థే భరిస్తుంది. కానీ రోగుల వైద్య పరీక్షలకు అవసరమైన వాహనాలు, మందులు, వైద్యపరికరాలు, డీజిల్‌ను ప్రభుత్వమే భరిస్తుంది.

ఆశాల కడుపుకొట్టిన చందన్న సర్కారు

గ్రామానికి చంద్రన్న సంచార చికిత్స వాహనం వచ్చిన సమయంలో స్థానిక ఆశాలు గ్రామంలోని బాలింతలు, గర్భిణులకు పరీక్ష కోసం తీసుకుని రావాలి. ఈ మేరకు వారికి ఒక్కసారికి రూ.100 చొప్పున ఇస్తారు. కానీ ఈ మొత్తాన్ని ఏడాదిన్నర నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఇప్పటి వరకు జిల్లాలో 2,300 మంది ఆశాలకు గాను మొత్తం రూ.35లక్షలు మంజూరు చేయాల్సి ఉంది. ఇంకా విడుదల చేయడం లేదు. ఫలితంగా రెండు నెలల నుంచి ఆశాలు చంద్రన్న సంచార చికిత్సా వాహనాల వైపు చూడటం, గర్భిణిలను, బాలింతలను తీసుకెళ్లడం మానేశారు.

అరకొర మందులతో వైద్యం

చంద్రన్న సంచార చికిత్సలో మందులను రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది. కానీ మందులను సైతం అరకొరగా పంపిస్తూ రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. షుగర్ మందులు నాలుగు రకాలకు గాను ఒక్కటి, బీపీ మందులు మూడు రకాలకు గాను ఒక్క రకం మాత్రమే ఇస్తున్నారు. దీనికితోడు ఫిట్స్‌కు వాడే మందులు ఒక్కొక్క వాహనంలో 15వేల నుంచి 25వేలు విలువజేసేవి ఉంటున్నాయి. వీటితో పాటు ఎరిత్రోమైసిన్, అమోక్సిలిన్ ప్లస్ కాల్సులేట్, పారాసిటమాల్ సిరప్, ఈరోజోన్ సిరప్‌లు ఉన్నా రోగులకు అందించడం లేదు. ఈ కారణంగా చాలా మందులు గడువు తీరేందుకు దగ్గర పడ్డాయన్న విమర్శలు ఉన్నాయి.

మందుల కొరత లేదు

చంద్రన్న సంచార చికిత్సకు గతంలో మందుల కొరత ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాము. పరికరాలు మూలనపడేశారన్న విషయమై ఆరా తీసి ప్రభుత్వానికి నివేదిస్తాం. గతంలో కంటే సేవలు మెరుగయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

–డాక్టర్ వెంకటరమణ, డీఐఓ, సంచార వైద్యసేవల ఇన్‌చార్జ్

బడ్జెట్ పెంచినా సేవలు పెరగలేదు

గతంలో ఒక్కో వాహనానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఖర్చుకు ప్రస్తుతం మూడు రెట్లు అధికంగా చెల్లిస్తోంది. దీంతో పాటు ప్రతి వాహనంలో ఈసీజీ మెషిన్, బీపీ ఆపరేటర్, గ్లూకోమీటర్, బరువు తూచే మిషన్, క్లోరోస్కోప్, మైక్రోస్కోప్, సెంట్రీఫ్యూజ్, నెబులైజర్ వంటి పరికరాలు అనేకం ఉన్నాయి. కానీ వీటిలో చాలా పరికరాల సీల్‌ను కూడా ఇప్పటి వరకు సిబ్బంది తీయలేదంటే అతిశయోక్తి కాదు. కొందరు వైద్యులు, సిబ్బంది ఈసీజీ తీసే విధానం, తీసినా వాటిని ఎలా చూడాలనే పరిజ్ఞానం కూడా వారికి లేదనే విమర్శలున్నాయి. దీంతో చాలా వాహనాల్లో ఈసీజీ మిషన్లు తుప్పుపడుతున్నాయి. ఆస్తమా రోగులకు, చిన్నపిల్లలకు నెబులైజర్లనూ సరిగ్గా వాడటం లేదు. చాలా వాహనాల్లో సెంట్రీఫ్యూజ్ పరికరాలను ఉపయోగించడం లేదు. ఫ్లోరైడ్ నీటిని పరీక్షించే పరికరాలు దుమ్ముపట్టిపోయాయి. మూడు రెట్లు బడ్జెట్ పెరిగినా ఉద్యోగులు, సిబ్బంది వేతనాలు మాత్రం పెంచలేదు. వాహనాలు పలుమార్లు మరమ్మతుకు గురైన సందర్భాల్లో సిబ్బంది, గ్రామస్తులు తోసిన ఉదంతాలు ఉన్నాయి.

మసీదు ముతవల్లి సంతకంతో బీసీ-ఈ సర్టిఫికెట్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ముస్లిం మైనారిటీలకు జారీచేసే బీసీ–ఈ (షేక్) సర్టిఫికెట్‌పై తొలిసంతకం మసీదు ముతవల్లి చేస్తే సరిపోతుంది. గతంలో తప్పనిసరిగా గవర్నమెంట్ ఖాజీతోనే సర్టిఫై చేయించుకోవాలనే ఆనవాయితీ ఉండేది. తాజాగా జిల్లా కలెక్టర్ కర్నూలు, కల్లూరు తహసీల్దార్లకు ఆదేశాలు (ఆర్‌సీడీ326/2017, ఆర్‌సీ నెం.617/2017) జారీ చేసినట్లు 'ద కర్నూలు డిస్ట్రిక్ట్ రూరల్ సర్వీస్ ఆర్గనైజేషన్' (టీకేడీఆర్‌ఎస్‌ఓ) చైర్మన్, రిటైర్డు ఎండీఓ ఎం.ఉమర్‌బేగ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పేద ముస్లిం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ మార్పు చేశారన్నారు. బీసీ–ఈ సర్టిఫికెట్లపై గవర్నమెంట్ ఖాజీకి బదులుగా మసీదు ముతవల్లి, రిజిష్టర్డ్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ వీరిలో ఎవరో ఒకరు సంతకం చేస్తే సరిపోతుందని చెప్పారు. ఆ తర్వాత వీఆర్వోలు, ఆర్‌ఐలు విచారణ చేసి ధ్రువీకరిస్తారన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన పోరాటం



చైతన్య యాత్ర పోస్టర్లు విడుదల చేస్నున్న నాయకులు

కర్నూలు(న్యూసిటీ): మోసపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ నాగేశ్వర రావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్రను సెప్టెంబర్ 11 నుంచి 13 తేదీల్లో జిల్లాలో నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్ల ఏజెంట్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె. రామంజనేయులు, నాయకుడు మల్లికార్జున, బాధితులు పాల్గొన్నారు.

సమ్మె అణిచివేతకే జీడీఎస్‌లకు నోటీసులు

- ఏఐజీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు
- ఏడో రోజుకు చేరిన గ్రామీణ ఉద్యోగుల సమ్మె



సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): సమ్మెను అణిచివేసేందుకు మూడేళ్ల లోపు సర్వీసు కలిగిన జీడీఎస్‌లకు నోటీసులిస్తున్నారని ఏఐజీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.లక్ష్మీకాంత్‌రెడ్డి, వి.లక్ష్మీకాంత్ అన్నారు. ప్రభుత్వ నోటీసులకు భయపడి సమ్మెను విరమించేది లేదని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2.60 లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు 1.30 లక్షల బ్రాంచి పోస్టాఫీసుల్లో పనిచేస్తున్నారని తెలిపారు. తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ ఉద్యోగులను ఎక్స్‌ట్రా డిపార్టుమెంట్ కింద పరిగణిస్తూ తక్కువ జీతంతో ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యదర్శి రాఘవేంద్రస్వామి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీడీఎస్‌లను కేంద్ర ప్రభుత్వం బానిసలుగా చూస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా వారితో చర్చలు జరిపి వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. బి.తాండ్రపాడు బ్రాంచి పోస్టుమాస్టర్ ఎన్.శేఖర్‌బాబు, జీడీఎస్ మహిళా ఉద్యోగుల కన్వీనర్ పి.రాధారుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(ఆర్‌యూ) : కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాల(టౌన్)లో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చెన్నయ్య ప్రకటనలో కోరారు. జువాలజీలో ఒకటి, గణితంలో రెండు పోస్టులు ఖాళీలున్నాయి. పీజీలో 55 శాతం మార్కులు పొందినవారు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. వీరికి గంటకు రూ.150 ప్రకారం నెలకు రూ.10 వేలకు మించకుండా వేతనమిస్తారన్నారు. ఎంపికలో ప్రభుత్వ రిటైర్డ్ అధ్యాపకులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ప్రీతిబాయిది హత్యే

- విద్యార్థిని మరణానికి దారితీసిన వాస్తవాలను వెలికితీసేందుకు నిజ నిర్ధారణ కమిటీ
- విలేకరుల సమావేశంలో ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్



సమావేశంలో మాట్లాడుతున్న బాలసుందరం

కర్నూలు(అగ్రికల్చర్) : కట్టమంచి స్కూల్ విద్యార్థిని ప్రీతిబాయిది హత్యేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ బాలసుందరం అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో ఆ కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలసుందరం మాట్లాడారు. ప్రీతిబాయి మృతిని పాఠశాల యాజమాన్యం కులం రంగు పులిమి సమస్యగా చిత్రీకరిస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్త ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపునివ్వడం గర్హణీయమని అన్నారు. న్యాయ పోరాట కమిటీ ప్రీతిబాయి మృతిపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేస్తుందని, ఈ కమిటీ విద్యార్థి మరణానికి దారితీసిన పరిస్థితులన్నింటినీ వెలుగులోకి తెస్తుందని చెప్పారు. ఈ విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీపై తమకు నమ్మకం లేదని అన్నారు. ఎందుకంటే ఆ కమిటీలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులను సభ్యులుగా నియమించలేదన్నారు. ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలిగేంతవరకు న్యాయ పోరాట కమిటీ ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తుందని చెప్పారు. ఈ కమిటీకి మరో కన్వీనర్‌గా పట్నం రాజేశ్వరి, కోకన్వీనర్లుగా ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో మృతిచెందిన ప్రీతిబాయి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

- జిల్లావ్యాప్తంగా బ్యాంకుల మూత
- స్తంభించిన లావాదేవీలు
- ప్రయివేటీకరణ, బ్యాంకుల విలీన యత్నాలను విరమించుకోవాలి
- యుఎఫ్‌బీయూ నేతల డిమాండ్



మాట్లాడుతున్న యుఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ నాగరాజు

కర్నూలు(అగ్రికల్చర్):

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు జిల్లా బ్యాంకుల ఒక్క రోజు సమ్మె విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం బ్యాంకు లావాదేవీలు స్తంభించాయి. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు మినహా జిల్లాలోని అన్ని బ్యాంకులు మూతబడ్డాయి. గాయత్రి ఎస్టేటులోని ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట యుఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగుల ఆందోళనకు ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు మునెప్ప, రాధాకృష్ణ మద్దతు ప్రకటించారు.


సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

కార్పొరేట్ రుణాలు రికవరీ చేయాలి

ఈ సందర్భంగా యుఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ ఇ.నాగరాజు మాట్లాడుతూ కేంద్రం, ఆర్‌బీఐ చిత్తశుద్ధితో వ్యవహరించి కార్పొరేట్ రుణాలు రికవరీ చేయాలన్నారు. రుణాల ఎగవేతను క్రిమినల్ నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకకరించడం, బ్యాంకుల విలీన యత్నాలను వెంటనే విరమించుకోవాలన్నారు. మొండి బకాయిల విషయంలో అత్యున్నత అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లనే జవాబుదారులుగా చేయాలని, బ్యాంక్ బోర్డ్స్ బ్యూరోను రద్దు చేయాలని కోరా రు. కార్పొరేట్ ఎన్‌పీఏలను ఎట్టి పరిస్థితుల్లోను రద్దు చేయరాదన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీఎస్‌టీ పేరు మీద సర్వీస్ చార్జీలను పెంచరాదని తెలిపారు. బ్యాంకింగ్ సంస్కరణలను అడ్డుకొని ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకుంటునే మెరుగైన 11వ వేతన సవరణను సాధించుకోవాలన్నా రు. కార్యక్రమంలో ఏఐబీఇఏ నేత రోజారమణి, ఎస్‌సీబీఈఈ నాయకులు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, మద్దిలేటి, ఏఐబీఓసీ నాయకులు రమణ, విశ్వనాథ్, ఏఐబీఓఏ నాయకులు విజయ్ పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం ఎదుట..

సంస్కరణల పేరుతో ప్రయివేటీకరణ, బ్యాంకుల విలీనం వంటి యత్నాలను వ్యతిరేకిస్తూ యుఎఫ్‌బీయూ పిలుపు మేరకు అంధ్రాబ్యాంకు ఉద్యోగులు, అధికారులు ఆ బ్యాంకు జోనల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టారు. ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని యూనియన్ జోనల్ సెక్రటరీ కే.శివకృష్ణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మౌళాలి, ఎల్లయ్య, దుర్గాప్రసాద్, రాఘవేంద్రప్రసాద్, సత్యమూర్తి, శివభాస్కర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

- నలుగురికి గాయాలు



మృతి చెందిన రాజేంద్రప్రసాద్, గాయపడిన నాగవేణి

ఆస్పరి: బిల్లేకల్లు సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. నలుగురికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ వెంకటరమణ కథనం ప్రకారం..ముత్తుకూరుకు చెందిన రాజేంద్రప్రసాద్(22) రామచంద్రప్ప బైక్‌పై మత్తుకూరు నుంచి బిల్లేకల్లుకు బయలుదేరారు. ఆస్పరి నుంచి దేవనకొండకు వస్తున్న ఆటో బిల్లేకల్లు సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొంది. తీవ్రగాయాల పాలైన ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ఉన్న నాగవేణి, రంగన్న, బసవయ్యతో బైకుపై వస్తున్న రామచంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108లో పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో ఆటో, స్కూటర్ దెబ్బతిన్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బెంగుళూరుకు వెళ్లాల్సిన వాడు..

ముత్తుకూరుకు చెందిన లింగమూర్తి, లక్ష్మిదేవి దంపతులకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. కుమారుడు రాజేంద్రప్రసాద్ బెంగుళూరులో ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పనిపై 20 రోజులు క్రితం స్వగ్రామానికి వచ్చాడు. మంగళవారం రాత్రి బెంగుళూరుకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. బంధువు రామచంద్రప్పకు జ్వరం రావడంతో ఆర్‌ఎంపీ డాక్టర్ వద్దకు బిల్లేకల్లుకు వస్తుండగా ప్రమాదం జరిగింది. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

కట్నపు కోరలకు వివాహిత బలి


లక్ష్మి మృతదేహం

బనగానపల్లె రూరల్: బీరవోలు గ్రామానికి చెందిన డి.రాజమోహన్ అనే వ్యక్తి భార్య లక్ష్మీ (18)ను అదనపు కట్నం కోసం కుటుంబ సభ్యులతో కలిసి గొంతు నులిమి హత్య చేశాడు. మృతురాలి తల్లిదండ్రుల వివరాల మేరకు..నందివర్గం గ్రామానికి చెందిన నాగమణి, సుబ్బరాయుడు దంపతుల కుమార్తె లక్ష్మిని బీరవోలుకు చెందిన సుబ్బరాయుడు, అచ్చమ్మల కుమారుడు రాజమోహన్‌కు 9 నెలల క్రితం ఇచ్చి వివాహం చేశారు. భర్త రాజమోహన్ యనకండ్లలోని సిమెంట్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేసేవాడు. కొద్ది రోజుల నుంచి అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధించేవాడు. ఇదే విషయమై సోమవారం రాత్రి భార్యాభర్తలు ఘర్షణపడ్డారు. దీంతో ఆవేశానికి గురైన భర్త, లక్ష్మిని కుటుంబ సభ్యులతో కలిసి గొంతు నులిమి హత్య చేశారు. విషయం తెలుసుకున్న నందివర్గం హెడ్‌కానిస్టేబుల్ రామయ్య వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ హనుమంతరెడ్డి తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో జైలుశిక్ష

కర్నూలు(లీగల్): చెల్లని చెక్కు కేసులో ఓ వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ కర్నూలు ఎక్సైజ్ కోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. వివరాలిలా ఉన్నాయి..కర్నూలుకు చెందిన పి.రవికుమార్ అనే వ్యాపారి వద్ద నుంచి నగరంలోని ప్రసన్న మెస్ అధినేత బి.శ్రీనివాసులు తన అవసరాల కోసం 2011లో రూ.3 లక్షలు అప్పు తీసుకుని ప్రాంసరీ నోటు రాయించి ఇచ్చాడు. తిరిగి చెల్లింపులో భాగంగా 2014 సెప్టెంబర్ 22న రూ.3 లక్షలకు తన బ్యాంకు చెక్కు ఇచ్చాడు. ఖాతాలో డబ్బు లేకపోవడంతో చెక్కు తిరస్కరణకు గురైంది. ఫిర్యాది రవికుమార్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. విచారణలో నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి కె.బాలకోటేశ్వరరావు పైవిధంగా తీర్పు ప్రకటించారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

బేతంచెర్ల: ఆత్మహత్యకు యత్నించిన శ్రీధర్(35) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. హెచ్.కొట్టాల గ్రామానికి చెందిన భార్యాభర్త అనిత, శ్రీధర్ సోమవారం మానసిక ఒత్తిడి మాత్రలు అధిక మోతాదుల్లో మింగి ఆత్మహత్యకు యత్నించిన విషయం విదితమే. వారిద్దరినీ కర్నూలు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శ్రీధర్ మంగళవారం ఆస్పత్రిలోనే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ విజయభాస్కర్ తెలిపారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి


రైలు పట్టాల పక్కన పడి ఉన్న వ్యక్తి తల

గాజులపల్లె ఆర్ఎస్(మహానంది): గాజులపల్లె రైల్వేస్టేషన్‌లో రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. మృతి చెందిన వ్యక్తి తల, మొండెం వేరయ్యాయి. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి వయసు 50 ఏళ్లు ఉంటాయని రైల్వే పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్..

ఆదోని: మండలం పరిధిలోని పెద్దతుంబళం సమీపంలో కోసిగి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కారు డ్రైవర్ రాజు (33) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. కర్ణాటకలోని షాపూర్ నుంచి తిరిగి ఆదోనికి వస్తుండగా స్కార్పియో(ఏపీ 21ఏఎక్స్ 4455) రోడ్డు ప్రమాదానికి గురికాగా టీడీపీ నేత కుమార్‌గౌడు అక్కడిక్కడే మృతి చెందగా కారు డ్రైవర్ రంగ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. కర్నూలు ప్రభుత్వ చికిత్సపొందుతున్న రంగ కోలుకోలేక మృతి చెందారు. పట్టణంలోని కార్వాన్ పేటలో నివాసం ఉన్న మృతుడికి భార్య అనిత, నెల వయసు కుమారుడు ఉన్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఆదోని టౌన్: మండల కేంద్రమైన ఆస్పరి నివాసి మహానంది మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మోటారు సైకిల్‌పై వెళ్తుండగా సమీప చెరువు మోరీ వద్ద వెనుక నుంచి కారు ఢీనడంతో గాయాలయ్యాయి. బాధితుడిని అదే కారులో ఆదోని ప్రభు త్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పరి పోలీసులకు సమాచారం అందించినట్లు ఔట్ పోస్టు కానిస్టేబుల్ నాగరాజ్ చెప్పారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు

కర్నూలు(టౌన్): క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నగర శివారులోని మిలిటరీ కాలనీ జిల్లాపరిషత్ పాఠశాలలో క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పాఠశాల పీఈటీ ఎన్‌ఎండీ బాషా విద్యార్థులకు కబడ్డీ, ఫుట్‌బాల్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిల్వర్‌జూబ్లీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పార్వతి దేవి, డాక్టర్ లలిత కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్‌పాల్ పాఠశాలలో విద్యార్థి మృతి


మరణించిన విద్యార్థి వంశీధర్

గడివేముల: మండల కేంద్రంలోని సెయింట్ పాల్ పాఠశాలలో విద్యార్థి వంశీధర్(13) మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. కె.బొల్లవరం గొల్ల హేమచంద్రుడు, చంద్రికలకు ఇద్దరు కుమారులున్నారు. పెద్దవాడైన వంశీధర్ సెయింట్‌పాల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నం భోజనం చేస్తుండగా ఫిట్స్ వచ్చి పడిపోయాడు. గమనించిన పాఠశాల సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆర్‌ఎంపీ వైద్యుడు కృష్ణయ్య పరీక్షించి విద్యార్థి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించాడు. భోజనం చేసే సమయంలో ఫిట్స్ రావడంతో శ్వాసఆడక మృతి చెంది ఉండొచ్చని ఆర్‌ఎంపీ డాక్టర్ అభిప్రాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ ఎస్.బ్రహ్మం హుటాహుటిన పాఠశాలకు చేరుకుని సిబ్బందితో విద్యార్థి మృతి విషయంపై ఆరా తీశారు. విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చిన్నారులకు అనారోగ్యంగా ఉంటే వెంటనే తల్లిదండ్రులకు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థి మృతదేహాన్ని తండ్రి స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.



వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

జిల్లాలో వినాయక విగ్రహాలు సందడి చేస్తున్నాయి. ఈ నెల 25న పండగ ఉండడంతో గణనాథుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కర్నూలు నగరంలోని విక్రయ కేంద్రాల్లో సూక్ష్మ లంబోదరులు, భారీ గణేశులు.. విభిన్న రూపాల్లో దర్శనమిస్తున్నారు. విగ్రహ పరిమాణాన్ని అనుసరించి ధర నిర్ణయిస్తున్నారు. క్రేన్ల సాయంతో కొనుగోలు చేసిన విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కర్నూలు



విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు..



నల్లమలలో జింకలు జిగేల్

- అరుదైన కణితి
- అందమైన పొడదుప్పి
- భలే భలే బుర్ర జింక
- వేగంగా పరిగెత్తే కృష్ణజింక
- పెరుగుతున్న మనుబోతుల సంఖ్య
- సందడి చేస్తున్న కొండ గొర్రె

ఆత్మకూరు రూరల్:

జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు అయిన నల్లమలలో జింకలు జిగేల్ మంటున్నాయి. వీటిలో విభిన్న రకాలు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. సుమారు 150 నుంచి 350 కేజీల బరువుండే భారీ కణితి(సాంబార్ డీర్) నుంచి కేవలం 5 కేజిలలోపు బరువుండే కూర పంది (మౌస్ డీర్) వరకు నల్లమలలో కనిపిస్తున్నాయి. మొత్తం ఆరు రకాల జింక జాతులు ఇక్కడ జీవిస్తున్నాయి.

కణితి (సాంబార్ డీర్)



నల్లమల అడవుల్లో కనిపించే భారీ జింక జాతి. వీటినే హిందీలో సాంబార్ అని ఇంగ్లిషులో సాంబార్ డీర్ అని పిలుస్తారు.యూరప్‌లోను ధృవ ప్రాంతాల్లో కనిపించే శాగ్‌ల తరహాలో కణుతులు కనిపిస్తాయి. భారీ శరీరంతో పాటు కొమ్మలుగా విస్తరించి ఉండే పొడవాటి కొమ్ములు(మగవాటికి మాత్రమే కొమ్ములు ఉంటాయి) కలిగి ఉండడం వీటి ప్రత్యేకత. రాయల్ బెంగాల్ టైగర్.. కణితిని అత్యంత ప్రీతిపాత్రమైన ఆహారంగా భావిస్తుంది.అనుకూల పరిస్థితులలో 28 సంవత్సరాల వరకు జీవించే ఈ జింక సాధారణ పరిస్థితుల్లో అడవుల్లో మాత్రం 12 ఏళ్లకు మించి జీవించ లేవు. రెడ్ డాటా బుక్‌లో నమోదైన అంతరించే పోయే జాతులలో కణతి కూడా ఒకటి. సాధారణంగా మగ కణుతులు ఒంటరిగా ఉంటాయి. ఆడ జంతువులు మాత్రం సమూహాలలో జీవిస్తాయి. ఆడ జింకలను ఆకర్షించడానికి మగ కణుతులు చాలా దూరం వినిపించేలా గట్టిగా ఒక రకమైన స్వరంతో అరుస్తాయి.పెద్దపులి ఆహారంలో 60శాతం కణుతులే ఉండడం విశేషం. అందుకే నల్లమల పులులకు చక్కటి ఆవాసమైంది.

కూరపంది (మౌస్‌డీర్)

పరిమాణంలో అతి చిన్నది కూరపంది. దట్టమైన అడవుల్లో అదీ పర్వత ప్రాంతాలలో మాత్రమే కనిపించే కూర పందిని ఆగ్లంలో మౌస్‌డీర్ అని కూడా పిలుస్తారు. నల్లమలలోని గుండ్లబ్రహ్మేశ్వరం, పెచ్చెర్వు, రుద్రకోడు తదితర ప్రాంతాల్లో ఈ జింక కనిపిస్తుంది. చూడడానికి కాస్త పందిని పోలి ఉండే ఈ జింకను గ్రామీణులు కూరపంది, బుర్ర జింక అనికూడా పిలుస్తారు. పరిమాణంలో కుందేలు కంటే ఎక్కువ , జింకకు తక్కువగా ఉండే కూర పంది ఎక్కువ అంటే 8 కేజిల వరకు బరువు ఉంటుంది.




పొడదుప్పి(స్పాటెడ్ డీర్)

తన చర్మంపై ఉన్న మచ్చల వల్ల అత్యంత అందమైన జింకగా కవుల కలాల ద్వారా కావ్య గౌరవం పొందినది పొడదుప్పి. హిందీలో చీతల్ గాను, ఇంగ్లిషులో స్పాటోడ్ డీర్ , అక్సిస్ డీర్‌గా దీనిని పిలుస్తారు.భారత ఉపఖండపు జింకగా పేరొందిన పొడదుప్పిని కొంత మంది బహుమతుల రూపంలో తీసుకొని వెళ్లడంతో అమెరికా, ఆస్ట్రేలియాలో కూడా కనిపిస్తోంది. నల్లమల అడవులు, పశ్చిమ కనుమలు పొడదుప్పుకు చక్కటి ఆవాస ప్రాంతాలుగా ఉన్నాయి. మగ దుప్పికి మాత్రం 12 ఇంచు వరకు పెరిగే కొమ్ములుంటాయి. మగదుప్పులు భారీగా ఉండగా..వాటితో పోలిస్తే ఆడ దుప్పులు పరిమాణంలో తక్కువగా కనిపిస్తాయి. ఇవి 35నుంచి 75 కేజిల వరకు బరువు ఉంటాయి. బంగారు వర్ణపు ఛాయ, దానిపై తెల్లటి మచ్చలు కలిగిన చర్మం దుప్పికి శత్రువుగా మారింది. అందమైన చర్మం కోసం ఇవి వేటగాళ్ల బారిన పడుతుంటాయి.



కొండ గొర్రె



పచ్చదనం కలిగిన ఆవాసాల్లో మాత్రమే కనిపిం
జింక జాతి జంతువు కొండ గొర్రె. అటవీ సంరక్ష
బాగుందని చెప్పడానికి కొండ గుర్తు కొండ గొర్రె సంతతి పెరగడం. సాధా
కృష్ణ జింక కంటే ఇది కొంచెం ఎత్తు ఉంటుంది. దీని శరీరం మొత్తం ప
వర్ణంతో ఉంటుంది. మగ కొండ గొర్రెలకు మేకలకున్నట్లు సన్నటి పదును
రెండు కొమ్ములు నిటారుగాను, వాటికి కొంచెం ముందు మరో రెండు కొ
చిన్నగాను ఉంటాయి. నల్లమల అడవుల్లోని కోర్ ఏరియాలన్నింటిలోన
గొర్రె జీవిస్తోంది. ఇటీవల అటవీ సంరక్షణ పెరగడంతో అడవుల్లో పచ్చద
పెరిగింది. దీంతో అటవీ అంచుల్లో ఇవి జంటలుగా జీవిస్తున్నాయి.

మనిమేగం (నీల్‌గాయ్)



నల్లమల అటవీ సమీప మైదానాల్లోను, కోర్ ప్రాంతానికి ఇవతల పొదలతో కూడి ఉండే అడవుల్లోను నివసించే భారీ వన్యప్రాణి మనిమేగం. దీన్ని నీల్ గాయ్ అని, బ్లూబుల్ అని కూడా పిలుస్తారు. నల్లమల అడవుల్లో ఆత్మకూరు అటవీ డివిజన్‌లోను, నంద్యాల అటవీ డివిజన్‌లో కూడా మనిమేగాలు విస్తారంగా కనిపిస్తాయి. నిజానికి మనిమేగాల సంఖ్య పెరగడమంటే అటవీ ప్రాంతం తరిగి పోవడమన్న ఒక జనాంతికం ప్రచారంలో ఉంది. అడవులు నరికివేతకు గురై మైదాన ప్రాంతం పెరిగితే అది మనిమేగాల అవాసానికి అనుకూలంగా ఉంటుందని అర్థం. సుమారు 4.50 అడుగుల ఎత్తు పెరిగే భారీ జంతువు మనిమేగం. మగ మనిమేగాలకు ఆవువలె నిటారుగా పెరిగే కొమ్ములుంటాయి. యవ్వన దశలో ఉన్న మనిమేగాల చర్మం పూర్తిగా నలుపురంగులో ఉంటుంది. అందుకే దీన్ని నల్లపోతు, మనుబోతు అని కూడా పిలుస్తారు. ఈ జంతువు బరువు 300 నుంచి 500 కేజిల వరకు ఉంటుంది.

కృష్ణ జింక(బ్లాక్‌బ

సాధారణ జనం జింక అని పిలుచుకునేదే ఇ
రిగి కనిపించే పొడవైన కొమ్ములతో ఈ అ
ప్రభుత్వం అధికార జంతువుగా ప్రకటించి
నాలల్లో విస్తారంగా కనిపించే కృష్ణ జింకలు
స్తాయి. మగ వాటికి మాత్రమే కొమ్ములుం
కృష్ణ జింక చర్మం నలుపురంగులో ఉంటు
సాధారణంగా పసుపు వర్ణంలో ఉంటాయి
ఉన్న కృష్ణ జింకలు నల్లమల అడవుల
కర్నూలు జిల్లాలోని పలు మండలాల్లో, రో





వినాయకులు వస్తున్నారు...



వివిధ ఆకృతుల్లో విఘ్నేశ్వరులు




కొనుగోళ్లు జరుపుతూ..

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో పర్యావరణానికి హాని
- నీటి కాలుష్యంతో పెరుగుతున్న వ్యాధులు
- ఏటా పెరుగుతున్న మట్టి విగ్రహాలు

మట్టి గణపయ్య..

గట్టి మేలయ్యా!



కర్నూలు(హాస్పిటల్): వినాయక చవితి అంటే మనకు గుర్తుకు వచ్చేది భారీ గణనాథులు. అనంతరం నీటిలో నిమజ్జనం. ప్రకృతి సిద్ధంగా నిర్వహించాల్సిన ఈ పండుగ క్రమేణా రసాయనాల మేళవింపు కారణంగా విష తుల్యంగా మారుతోంది. ఇది వాయువు, నీటి కాలుష్యానికి గురిచేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తోంది. మట్టి వినాయకులతో పండగ చేసుకుంటే గట్టి మేలు కలుగుతుందనేది విజ్ఞుల అభిప్రాయం.

సమైక్యాంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా వినాయక చవితి పండుగ జరిగేది. అయితే రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పండుగ ఘనంగా జరిగేది మాత్రం కర్నూలు నగరమంటే అతిశయోక్తి కాదు. ప్రతి సంవత్సరం చిన్నా, పెద్దా విగ్రహాలు కలిసి 10వేలకు పైగానే దాటుతోంది. జిల్లాలో కర్నూలు తర్వాత ఆదోనిలో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం, 9 రోజుల పాటు ఘనంగా నవరాత్రుల పూజలు ఆచరించడం, 10వ రోజున ఘనంగా నదుల్లో, కాలువల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వీధుల్లో నెలకొల్పే విగ్రహాలతో పాటు ఇళ్లల్లోనూ వేలాది సంఖ్యలో బుజ్జి బుజ్జి గణపయ్యలు కొలువు దీరుతున్నారు. ప్రారంభంలో విగ్రహాల తయారికి బంకమన్ను, ఖనిజ పొడులు, చెట్ల నుంచి సేకరించిన రంగు పదార్థాలు వాడేవారు. వీటితో కాలుష్య సమస్యలు ఉండేవి కావు. కానీ ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ మట్టికి బదులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వివిధ సింథటిక్ పెయింట్స్ వాడకం విపరీతంగా పెరిగింది. ఈ కారణంగా కాలుష్యం పెరగడమే గాక జీవవైవిధ్యానికి విపత్తుగా, పెనుముప్పుగా అవతరించింది.

పర్యావరణ ప్రేమికులుగా మారుతున్న ప్రజలు

ఇటీవల కాలంలో పర్యావరణ పరిరక్షకులు, సామాజిక కార్యకర్తలు, ముఖ్యంగా ప్రసార మాధ్యమాలు చేస్తున్న విస్తృత ప్రసారం కారణంగా ప్రజలు సైతం పర్యావరణహితంగా ఆలోచించడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో మట్టి వినాయక విగ్రహాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్నాయి. సహజసిద్ధమైన రాగులను చెట్ల నుంచి సంగ్రహించి వాడే విధానానికి నాంది పలికారు. కర్నూలు నగరంలోని పలు చోట్ల భారీ విగ్రహాల స్థానంలో చిన్న పరిమాణంలో మట్టివిగ్రహాలు వెలుస్తున్నాయి. ఇళ్లల్లోనూ అధిక సంఖ్యలో మట్టి విగ్రహాలను పూజించేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నష్టం

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికారక రసాయనాలు ఉంటాయి. విగ్రహాల అలంకరణకు ప్లాస్టిక్, థర్మాకోల్ వంటి వస్తువులు వాడటం వల్ల కూడా జలవనరులు కలుషితమవుతున్నాయి. జల వనరుల కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు వస్తాయి. కాలుష్యమైన నీటి వల్ల భూములు నిస్సారంగా మారుతాయి. చెరువులు, కాలువల్లో పూడిక పెరిగిపోయి జల ప్రవాహాలకు అడ్డంకిగా మారుతున్నాయి.


కృత్రిమ రంగులతో కాలుష్యం

కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, అర్సెనిక్, తగరం, కర్బన్ వంటి రసాయనాలు ఉండటం వల్ల జల వనరులు కలుషితమవుతున్నాయి. మన కంటికి నచ్చే రంగులను సృష్టించడానికి వివిధ పిగ్మెంట్స్‌ను వాడతారు. వాటికి తోడు సేంద్రియ ద్రవాలను సాల్వెంట్స్‌గా వాడతారు. అంతేగాక రంగు ప్రకాశిస్తూ అందంగా కనిపించేందుకు ఇతర అదనపు పదార్థాలు(పాలిమర్స్) వినియోగిస్తారు. ఈ విధంగా తయారైన పెయింట్స్ ఆవిరై ఎండిపోతున్న క్రమంలో విడుదలయ్యే వాయువులు వాతావరణ కాలుష్యాన్ని, జల, వాయుకాలుష్యాన్ని కలిగిస్తాయి. జీవరాశికి, అనారోగ్య సమస్యలు కలిగిస్తున్నాయి.

...చే
...క్షణ
...రణ
...సుపు
...తేలిన
...మ్ములు
... కొండ
...ం కూడా

...క్)..

...ది. నిటారుగా పురితి
...ందమైన జింకను రాష్ట్ర
...ంది. అటవీ సమీప మైదా
... మందలు మందలుగా జీవి
...టాయి. యవ్వనంలో ఉన్న మగ
...ంది. ఆడ, చిన్న వయసు జింకలు
... భారత ఉపఖండం అంతా విస్తరించి
...ు ఆనుకుని ఉన్న మైదానాల్లోను, పశ్చిమ
...ళ్లపాడు బట్టమేక పక్షి అభయారణ్యంలోను విస్తారంగా నివసిస్తున్నాయి. ఈ జింకలు 33 ఇంచుల ఎత్తు పెరుగుతాయి. వీటి కొమ్ములు 30 ఇంచుల వరకు ఉంటాయి. మగ జింకలు 50 కేజీల వరకు బరువుండగా, ఆడజింకలు మాత్రం 20 కేజీలోపు బరువు ఉంటాయి. హిందూ ధర్మంలో జింకలకు స్థానముంది. అందుకే భారత దేశంలో చాలా చోట్ల కృష్ణ జింకలను వధించడం పాపంగా భావిస్తారు. కృష్ణ జింకలతో సమాన వేగంగా పరిగెత్తగలిగే మాంసాహార జంతువు ఆసియా చిరుత మాత్రమే.




ప్రకృతిసిద్ధంగా, ఆధ్యాత్మికతకు దగ్గరగా జరపాలి



ఆడంబరానికి దూరంగా, ఆధ్యాత్మితకు దగ్గరగా పర్యావరణహితంగా, ప్రకృతిని పరిరక్షించుకుంటూ వినాయకచవితి పండుగను జరుపుకోవాలి. ప్లాస్టిక్ బ్యాగ్‌ల వినియోగం తగ్గించి పేపర్‌బ్యాగ్‌లను వాడాలి. ప్రతి ఇంటిలో మట్టి/బంకమట్టితో తయారైన వినాయకున్ని ప్రతిష్టించాలి. ఈ మేరకు జన విజ్ఞాన వేదిక సైతం ప్రజలను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

– కె. విజయకుమార్, సైన్స్ ఉపాధ్యాయుడు, జేవీవీ నాయకుడు

పర్యావరణానికి అనుకూలంగా పండుగ



వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు మనమందరమూ సమష్టిగా కృషి చేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చు. సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నమే గాక ఖర్చులేనిది కూడా. ఈ విధానంలో పండుగ జరుపుకోవడం వల్ల జలకాలుష్యాన్ని తగ్గించవచ్చు. చెరువులు, సరస్సులు, ఇతర జలాశయాలు భూమిపై జీవరాశులకు ముఖ్యమైన జీవనాధారం. వాటి రక్షణ, సంరక్షణ బాధ్యత మనందరిదీ. పర్యావరణ అనుకూలంగా ప్రతి ఒక్కరూ వినాయక చవితిని జరుపుకోవాలి.

– టి. రాజేంద్రరెడ్డి. కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసర్

కర్నూలు | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

మిరపలో చీడపీడల నివారణ



- బెట్ట పరిస్థితుల్లో తీవ్రమైన పేను పురుగులు
- విస్తరిస్తున్న వైరస్ తెగులు
- సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- ఉద్యాన శాఖ ఏడీ సూచనలు

పాడి-పంట

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో బావులు, బోర్లు, ఇతర నీటి పారుదల కింద మిరప సాగైంది. సాధారణ విస్తీర్ణం 16936 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 6,475 హెక్టార్లలో ఈ పంట సాగు చేశారు. ప్రస్తుతం మిరపను పలు రకాల చీడపీడలు ఆశించాయి. బెట్ట పరిస్థితులు ఎక్కువగా ఉండటంతో వీటి బెడద ఎక్కువగా ఉందని ఉద్యాన శాఖ ఉప సంచాలకులు, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు(79950 087059) తెలిపారు. సకాలంలో వీటిని నివారించుకుంటే దిగుబడులు తగ్గుతాయని పేర్కొన్నారు. వివరాలు అధికారి మాటల్లోనే..

➡ పేను పురుగులు భూమిలోని వేర్లను తినడం వల్ల మొక్కలు అకస్మాత్తుగా వడలిపోతాయి. పొలాల్లో ఈ పురుగుల వల్ల నష్టం అక్టోబర్ నెల చివరివరకు ఉంటుంది. ఇది బెట్ట పరిస్థితుల్లో ఎక్కువగా ఆశిస్తుంది. బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు హెక్టారుకు 250 కిలోల వేప పిండిని కలిపివేయాలి. ఈ పురుగు అధికంగా ఉన్నట్లయితే హెక్టారుకు 25 కిలోల ఫోరెట్ గుళికలు ఉపయోగించాలి. నీటి తడి ఇచ్చినట్లయితే ఉధృతి తగ్గుతుంది.

➡ ఆకుముడత పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. ఆకులు మెలికలు తిరిగి పైకి ముడుచుకుపోతాయి. ఇవి ఎక్కువగా ఆశించిన మొక్కలు..బూడిద వర్ణానికి మారుతాయి. ఒకవేళ మొగ్గ దశలో ఆశిస్తే మొక్కలు గిడసబారి పూత సరిగ్గా నిలువక పైరుకు అధికంగా నష్టం కల్గి పంట దిగుబడి తగ్గుతుంది. నివారణకు కార్బరిల్ 3 గ్రాములు చొప్పున/ ఫాసలోన్ 3ఎంఎల్ చొప్పున/ మిథైల్ డెమటాన్ 2 ఎంఎల్ చొప్పున/ అసిటేట్ 1 గ్రాము, ట్రైజోపాస్ 1.25 ఎంఎల్ మందును లీటరు నీటికి కలిపి ఎకరాకు 200 లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

➡ ఎండు తెగులు.. గాలి, విత్తనాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. అక్టోబర్, నవంబర్ నెలల్లో కోత దశలో ఉన్నప్పుడు ఇది కనిపిస్తుంది. తెగులు సోకిన పువ్వులు వాడి ఎండిపోతాయి. క్రమంగా మొక్కలు, కాండానికి వ్యాపించి బెరడుపై గోధుమ వర్ణంతో కూడిన పొడవైన సన్నని చారలు ఏర్పడతాయి. తెగులు సోకిన కొమ్మలు చివరి భాగం నుంచి వడలిపోయి ఎండిపోతాయి. తెగులు తీవ్రంగా ఉన్నప్పుడు కాయలు ఎరుపు రంగుకు బదులుగా పాలిపోయి తెల్లగా ముడుచుకుని ఎండిపోతాయి. తెగులు సోకిన మొక్కలు అక్కడక్కడ కనిపించినప్పుడు వెంటనే పెరికివేయాలి. 1.5 గ్రాముల కాప్టాన్ లేదా 3 గ్రాముల మాంకోజెబ్ లీటరు నీటిలో కలిపి పూత దశలో అంటే అక్టోబర్, నవంబర్ నెలల్లో పిచికారీ చేయాలి.

➡ వైరస్ తెగులు ఆశించిన మొక్కలు గిడసబారుతాయి. ఆకులు చిన్నవిగా మారి, ముడతలు ఏర్పడతాయి. ఆకుల మీద చారలు కనిపిస్తాయి. దీనిని చిట్ట ఆకు, వెర్రి తల, శీతాఫలం తెగులు అంటారు. దీనిని అరికట్టడానికి ప్రస్తుతం మందు లేదు. విత్తనాలను ఎన్నుకునేటప్పుడు వైరస్‌ను తట్టుకునే రకాలు ఎన్నుకోవాలి. మిరప పొలం చుట్టూ రెండుమూడు వరుసలు మొక్కజొన్న లేదా జొన్న పంట వేయాలి. పైరులో వైరస్ సోకిన మొక్కలను గమనించి వెంటనే తీసి నిర్మూలించాలి.

➡ నల్లి పురుగు ఆశిస్తే ఆకులు కిందకు ముడుచుకుపోయి, తిరగబడిన పడవ ఆకారంలో ఉంటాయి. ఆకుల కాడలు పొడవు సాగి చివరలు చీలి గుత్తుల మాదిరిగా కనిపిస్తాయి. ఈ పురుగు ఆశించిన మొక్కలు ముదురు ఆకుపచ్చ రంగుకు మారతాయి. నివారణకు ఫోసలోన్ 3 ఎంఎల్/ డైకోఫోల్ 5 ఎంఎల్/ ట్రైజోఫాస్ 1.25 ఎంఎల్/ వెటబుల్ సల్ఫర్ 3 గ్రాములు.. ఒక లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం కూడా తడిచేటట్లుగా పిచికారీ చేయాలి.

వందశాతం హాజరుకు బయోమెట్రిక్

- బీసీ సంక్షేమ అధికారి సంజీవరాజు



బయోమెట్రిక్ వినియోగంపై వివరిస్తున్న కార్వే ప్రతినిధి

కర్నూలు (అర్బన్): బయో మెట్రిక్‌తో వందశాతం విద్యార్థుల హాజరు తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవరాజు.. బీసీ వెల్ఫేర్ అధికారులను కోరారు. మంగళవారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో బయోమెట్రిక్, ఐరిస్ హాజరుపై జిల్లాలోని బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరాజు మాట్లాడుతూ..బయోమెట్రిక్‌తో డైట్ బిల్లులు అనుసంధానం చేస్తామని చెప్పారు. విద్యార్థులు వంద శాతం బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. బయోమెట్రిక్‌లో లొసుగులు ఏమైనా ఉంటే కార్వే ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు పాలేగార్ సత్యనారాయణరాజు, కార్యదర్శి శివుడు, కార్యాలయ సిబ్బంది, సహాయ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- ఆర్‌యూ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావు

కర్నూలు(ఆర్‌యూ) : రాయలసీమ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్‌కు చోటు లేదని, ర్యాగింగ్‌కు పాల్పడినవారిపై కఠిన చర్యలు తప్పవని వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళవారం వర్సిటీలోని ప్రతి విభాగాన్ని సందర్శించారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సరదా కోసం విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల భాగస్వామ్యంతో యాంటీ ర్యాగింగ్ కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు.

సబ్సిడీపై విత్తనాలు



కర్నూలు(అగ్రికల్చర్): ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునే రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నట్లు జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 32వేల హెక్టార్ల విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వందశాతం సబ్సిడీపై 120 క్వింటాళ్ల పీఆర్‌జీ 158, ఐసీపీఎల్, ఎల్‌ఆర్‌జీ 41..కంది విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. ఉలవ విత్తనాలను జిల్లాకు 86.6 క్వింటాళ్ల కేటాయించారని తెలిపారు. కొర్ర ఎస్ఐఏ 3,085 రకం విత్తనాలు 161 క్వింటాళ్లు వచ్చాయన్నారు. జొన్న 1356 క్వింటాళ్లు, సద్ద 112 క్వింటాళ్లు, పొద్దుతిరుగుడు 20 క్వింటాళ్ల ప్రకారం పంపిణీ చేయనున్నామని తెలిపారు. వీటికి కిలోకు రూ.50 ప్రకారం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు ఇలా..

ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసే భూముల్లో ఖరీఫ్‌లో ఎటువంటి పంటలు వేసి ఉండరాదు. ఈ–క్రాప్ బుకింగ్‌లో నమోదు అయి ఉండరాదు. అంతేగాక ఖరీఫ్ పంట వేయలేదని సంబంధిత ఏఈఓ లేదా ఎంపీఈఓ సర్టిఫై చేయాల్సి ఉంది. విత్తనం తీసుకున్న తర్వాత విధిగా వేసుకోవాలి. ఈ–క్రాప్ బుకింగ్‌లో నమోదు కావాలి. లేకపోతే విత్తనాలను రికవరీ చేస్తారు. ఐదు ఎకరాల వరకు బయోమెట్రిక్ ద్వారా సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తారు. ఎకరాకు కంది 4 కిలోలు, కొర్ర 2కిలోలు, ఉలవలు 4కిలోల ప్రకారం వంద శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తారు.

మహిళలపై నేరాల నివారణలో ప్రభుత్వం విఫలం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

కర్నూలు(న్యూసిటీ): మహిళలపై పెరుగుతున్న నేరాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం.తేజోవతి విమర్శించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న నేరాలు, హింసకు వ్యతిరేకంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పసిపిల్లలు, యువతులు, వివాహితులు, వృద్ధులు అనే విచక్షణ లేకుండా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలను నిషేధించాలన్నారు. అశ్లీల సినిమా సాహిత్యాలను అరికట్టాలని తెలిపారు. అంతకు ముందు బిర్లాగేట్ నుంచి గాయత్రీ ఎస్టేట్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం సభ్యులు సత్యవతి, రాధ, అరుణ, భార్గవి పాల్గొన్నారు.

24న దేవాదాయశాఖ ట్రిబ్యునల్ కోర్టు

కర్నూలు(న్యూసిటీ): దేవాదాయ ధర్మదాయశాఖ ట్రిబ్యునల్ కోర్టును ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహిస్తున్నట్లు సహాయ కమిషనర్ డి. ఆనంద్ కుమార్ తెలిపారు. కర్నూలు, అనంతపురం, వైఎస్‌ఆర్ కడప జిల్లాల్లో అన్యాక్రాంతమైన భూములపై విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ జస్టిస్ రామన రాయలు హాజరువుతారని తెలిపారు.

32 మండలాల్లో తేలికపాటి జల్లులు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి 32 మండలాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. జిల్లా మొత్తం మీద సగటున 8.4 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఇప్పటివరకు 4.53 లక్షల హెక్టార్లలో పంటలు సాగు అయ్యాయి. గడివేములలో అత్యధికంగా 42.8 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. పాణ్యంలో 36.4, వెలుగోడులో 35, బండి ఆత్మకూరులో 25.4, కోసిగిలో 25.2, మహానందిలో 24.6, ఎమ్మిగనూరులో 22.4, పెద్దకడుబూరులో 22, నందవరంలో 21, వెల్దుర్తిలో 20.8, ఓర్వకల్లులో 18.2, నంద్యాలలో 14.8, క్రిష్ణగిరిలో 13.4, హొళగుందలో 13.2, మంత్రాలయంలో 11.6 మి.మీ ప్రకారం వర్షాలు కురిశాయి. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 135 మి.మీ, కాగా ఇప్పటివరకు 83 మి.మీ వర్షపాతం నమోదైంది.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

కర్నూలు(న్యూసిటీ): మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని శ్రామిక మహిళ సంఘం జిల్లా కన్వీనర్ పి. నిర్మలమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం కార్మిక కర్షక భవనంలో కె. భారతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్ష కార్యదర్శులు టి. రాముడు, ఎండి. అంజిబాబు మాట్లాడుతూ... ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు రాలేదన్నారు. కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు. సమావేశంలో లీలావతి, విజయలక్ష్మి, అక్తర్ ఉన్నీషా తదితరులు పాల్గొన్నారు.

భారీగా పెరిగిన పత్తి సాగు

కర్నూలు(అగ్రికల్చర్) : జిల్లాలో పత్తి సాగు గణనీయంగా పెరిగింది. నల్లరేగడి నేలల్లో ఇప్పటికీ పత్తి వేసుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతుండటంతో సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. ఖరీఫ్ సాధారణ సాగు 6.36 లక్షల హెక్టార్లు ఉండగా ఇప్పటివరకు 4,53,759 హెక్టార్లలో పంటలు సాగు అయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 4.73 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. పత్తి సాగును తగ్గించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టినా రైతుల్లో మార్పు రాలేదు. సాధారణ సాగు 2,08,221 హెక్టార్లు ఉండగా, ఇప్పటికే 2,18,424 హెక్టార్లలో పత్తి సాగైంది. వరిసాగులో ఎటువంటి పురోగతి లేదు. సాధారణ సాగు 76 వేల హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 7 వేల హెక్టార్లు మాత్రమే సాగైంది. వేరుశనగ సాధారణ సాగు 1.10 లక్షల హెక్టార్లు ఉండగా 76 వేల హెక్టార్లకే పరిమితమయ్యింది. కంది 60,835 హెక్టార్లకు గాను 56,923 హెక్టార్లకు సాగు అయింది. మిరప 16,936 హెక్టార్లు ఉండగా ఇప్పటివరకు 6,475 హెక్టార్లలో సాగు అయినట్లు వ్యవసాయాధికారులు నివేదిక తయారు చేసి ఆ శాఖ కమిషనర్‌కు పంపారు.

అక్రమంగా నియమించిన వారిని తొలగించాలి

ఆర్‌యూ వీసీకి ఏఐఎస్‌ఎఫ్ వినతి

కర్నూలు(ఆర్‌యూ):

రాయలసీమ యూనివర్సిటీలో రోస్టర్, రిజర్వేషన్ నియమాలను పాటించకుండా అక్రమంగా నియమించిన 39 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే తొలగించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మహేంద్ర, సుబ్బరాయుడు, రాఘవేంద్రలు డిమాండ్ చేశారు. మంగళవారం వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియామకాల నోటిఫికేషన్‌ను రద్దు చేసినట్లు కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా.. వైస్ చాన్స్‌లర్ వారిని ఎందుకు కొనసాగిస్తున్నారన్నారు. వారిపై ఎందుకంత ప్రేమ అని నిలదీశారు. గత జూన్ 29న నియామకాలపై కోర్టు స్టే విధించిందని, కోర్టు ఆదేశాలను ధిక్కరించి విధుల్లోకి తీసుకోవడమేకాక జీతాలు కూడా చెల్లించారని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన వీసీ, రిజిస్ట్రార్‌లపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారిని తొలగించేవరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకట్, వంశి తదితరులు పాల్గొన్నారు.

ఈ-నామ్‌తో మార్కెట్ల అనుసంధానం

- కడప రీజియన్ డీడీఎం లావణ్య

పత్తికొండ టౌన్:

ఈ-నామ్ ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్లను అనుసంధానం చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ కడప రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణంలో ఈ-నామ్ ప్రాజెక్టుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో 419 మార్కెట్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ-నామ్ ప్రాజెక్టును చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ఏపీలో 22 మార్కెట్లను ఎంపిక చేశారన్నారు. తొలివిడతలో 12 వ్యవసాయ మార్కెట్లు, రెండో విడతలో 10 మార్కెట్లలో ఈ-నామ్ ప్రాజెక్టు అమలు చేస్తారన్నారు. జిల్లాలో కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్లు ఈ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ-నామ్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన మార్కెట్లను దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తారన్నారు. ఇందువల్ల అమ్మకం లావాదేవీల్లో పారదర్శకత ఉంటుందని, రైతులకు, వ్యాపారులకు, వినియోగదారులకు అందరికీ ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయాలనే దేశప్రధాని నరేంద్రమోదీ ఆశయాలకు అనుగుణంగా ఈ-నామ్ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈ-నామ్ ప్రాజెక్టు జాతీయ సమన్వయకర్త జేఎస్.ఆనంద్, లీడ్ ట్రెనింగ్ హెడ్ చక్రవర్తి, ఎస్‌ఎఫ్‌సీఎల్ స్టేట్ ట్రెనర్ మొహిద్దీన్, పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ రూప్‌కుమార్, డైరెక్టర్లు రామచంద్రారెడ్డి, దండి మల్లికార్జున, రంగన్న, మాజీ డైరెక్టరు చంద్రన్న, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య

అహోబిలేశుడి సన్నిధిలో కలెక్టర్

ఆళ్లగడ్డ రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో లక్ష్మీ నరసింహస్వామిని మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సత్యనారాయణ, ఉప ఎన్నికల వ్యయ పరిశీలకులు ముకాంబికేయన్‌లు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం వారికి నరసింహస్వామి దర్శనం కల్పించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఎగువ అహోబిలంలోని స్వామిని వారు దర్శించుకున్నారు. అహోబిలం పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహదేశికన్ ఆశీర్వాదం తీసుకున్నారు.


పీఠాధిపతితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ, ఎన్నికల అధికారి ముకాంబికేయన్

హుండీ ఆదాయం రూ. 28 లక్షలు

ఎగువ అహోబిలంలో హుండీ ద్వారా రూ.28 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. మంగళవారం పోలీస్ బందోబస్తు మధ్య హుండీ ఆదాయాన్ని లెక్కించారు. బుధవారం దిగువ అహోబిలంలోని హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

మురిపించిన మయూరం

అటవీ ప్రాంతంలో తల్లి నుంచి తప్పిపోయిన పిల్ల మయూరం(నెమలి) మంగళవారం జనావాసాల మధ్యకు వచ్చింది. ఓర్వకల్లు మర్రిచెట్టు సమీప ఇంటి వద్ద చిన్నారులకు కనువిందు చేసింది. అక్కడే ఉన్న కోళ్ల మధ్య తిరుగుతూ సరదాగా కాలక్షేపం చేసింది. - ఓర్వకల్లు





ఎంత చిన్న గుడ్డు!

కోవెలకుంట్ల గడ్డవీధిలో రవికి చెందిన కోడిపెట్ట మంగళవారం గోళి సైజులో గుడ్డు పెట్టింది. గుడ్డు మరీ చిన్నదిగా ఉండడంతో యజమాని ఆశ్చర్యపోయాడు. ఇలా ఎప్పుడూ జరగలేదని తెలిపారు. విషయంపై పశుసంవర్ధకశాఖ ఏడీ కొండారెడ్డితో మాట్లాడగా క్యాల్షియం లోపం కారణంగా కోళ్లు సన్నసైజు గుడ్లు పెట్టడం సహజమేనని తెలిపారు. - కోవెలకుంట్ల

బంగారం ధరలు

24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.29,910గా ఉంది.
22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం 10 గ్రాముల ధర రూ.27,580గా ఉంది.
వెండి 10 గ్రాముల ధర రూ.410లుగా, కిలో ధర రూ.40,230గా ఉన్నట్లు జ్యువెలరీ వ్యాపార వర్గాలు తెలిపాయి.



గుడ్లు, మాంసం ధరలు

కిలో	ధర
పొట్టేలు మాంసం	రూ.440
హోల్‌సేల్(లైవ్)	రూ.95
డ్రెస్డ్ చికెన్	రూ.160
స్కిన్‌లెస్ చికెన్	రూ.180
గుడ్లు (100)	రూ.360
గుడ్లు (డజన్)	రూ.50

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు చరిత్రాత్మకం



అభివాదం చేస్తున్న మహిళా న్యాయవాదులు

కర్నూలు (లీగల్): ట్రిపుల్ తలాక్‌పై మంగళవారం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మక తీర్పు అని కర్నూలు మహిళా న్యాయవాదులు పేర్కొన్నారు. సుప్రీం తీర్పు పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ న్యాయవాద సంఘ ఆవరణలో మిఠాయిలు పంచుకున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మహిళలకు సుప్రీం కోర్టు తీర్పు వరం లాంటిదని మహిళా న్యాయవాదులు వి.నాగలక్ష్మీదేవి, గవర్నమెంట్ ప్లీడర్ యు.వి.లక్ష్మి, గీతామాధురి, పి.నిర్మల, ఎ.ఉమాదేవి తదితరులు పేర్కొన్నారు. ఈ తీర్పుతో ప్రస్తుతం కొందరు ముస్లింలు మహిళలు అనుభవిస్తున్న నరకం నుంచి విముక్తి లభిస్తుందన్నారు. చట్టంలోని మార్పుల ద్వారానే వ్యవస్థను మార్చాలన్న సుప్రీం కోర్టు తీర్పు మహిళా లోకానికి నవశక్తినిస్తుందన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

కల్లూరు: సినిమా హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను నగరంలోని బంగారు పేటలోని చిరు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ కుమార్ మాదిగ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు గోపి, హరి, రాజు, ఇమ్మానుయేలు, అంజి, మైఖేల్, కిషోర్, హాజీ, శివ, ప్రశాంత్, హర్ష, తేజ, నవీన్, ఏ.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌గా మార్కాపురం



మార్కాపురంలో వేస్ట్‌మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ అన్వరాబేగం, మాజీ సర్పంచ్

కల్లూరు: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా కె.మార్కాపురాన్ని తీర్చిదిద్దుతామని ఎంపీడీఓ అన్వరాబేగం అన్నారు. మంగళవారం మార్కాపురం గ్రామాన్ని సందర్శించి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఎంపీడీఓ, గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో 243 ఇళ్లకు మరుగుదొడ్లు లేవని, వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేసి నిర్మిస్తామన్నారు. అక్టోబర్ 2వ తేదీలోపు ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఊరులో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యమిస్తామన్నారు. అందులో భాగంగా వేస్ట్‌మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజహర్‌బాషా, గ్రామ పెద్దలు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వానరోత్సాహం

జలకాలాటలలో ఏమి హాయిలే అలా... ఆహా ఏమి హాయిలే అలా...అంటూ వానరాలు గెంతులేశాయి. గోడ పై నుంచి నీళ్లల్లో టపేల్‌మని దూకడం...గోడ పైకి ఎక్కిన తోటి పిల్ల వానరాలను తోకపట్టి లాగడం.. బురదనీళ్లల్లోనే మునుగుతూ...లేస్తూ...గోడ పైకి వెళ్లి దూకుతూ మహానందించాయి. మహానంది పుణ్యక్షేత్రంలోని భారీ నంది విగ్రహం వద్ద మంగళవారం ఈ దృశ్యాలు కనిపించాయి. – మహానంది

రక్తదానం సామాజిక బాధ్యత



తనిష్క్ షోరూం ఆవరణలో రక్తదానం చేస్తున్న సిబ్బంది

కర్నూలు (టౌన్): రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని రోటరీక్లబ్ కర్నూలు ఆటోక్రాట్స్ అధ్యక్షుడు ముప్పా రాజశేఖర్, తనిష్క్ షోరూం ప్రొప్రైటర్ మల్లికార్జున రావు అన్నారు. స్థానిక ఎస్వీ కాంప్లెక్స్‌లోని తనిష్క్ జ్యువెలరీ షోరూం ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తనిష్క్ షోరూం సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆటోక్రాట్స్ కార్యదర్శి కృష్ణమూర్తి, రమేష్ పాల్గొన్నారు.

మహానందిలో 25న వినాయక చవితి ఉత్సవాలు

మహానంది: మహానంది క్షేత్రంలో ఈ నెల 25న వినాయకచవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ మూలవరులకు విశేష అభిషేకం, సహస్రనామార్చన, కథాశ్రవణం, ఏకవింశతిపత్రిపూజ, వినాయక ఉత్సవమూర్తి ప్రాకారోత్సవం జరుగుతుందన్నారు. నిమజ్జనం రోజు మహానందిలో ఈ ఏడాది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కోలాటం నృత్యం, చెక్కభజన, తమిళనాడుకు చెందిన చిలకల వేషధారణలు ఉంటాయని దేవస్థానం సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు తెలిపారు.

మహానందీశ్వరుడి సేవలో..

మహానంది: వైఎస్సార్ జిల్లా కు చెందిన దివ్యదర్శనం భక్తులు మంగళవారం మహానందీశ్వరుడిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం మహానందికి వచ్చిన భక్తులు స్థానిక వసతి గృహాల్లో బస చేశారు. మంగళవారం ఉదయాన్నే కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని పూజలు చేపట్టారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి పూజలు నిర్వహింపచేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేయించారు.

అంటువ్యాధులపై అప్రమత్తం

కర్నూలు(అర్బన్) : అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవి ప్రమాదకరమని బి.క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. గాంధీ విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్, లెప్రసీపై విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.గాంధీ, డిప్యూటీ పారామెడికల్ అధికారి ఎం.చంద్రమౌళి మాట్లాడుతూ ఎయిడ్స్, లెప్రసీ వ్యాధులు ఎలా వస్తాయి..అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణోపాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.విజయశేఖర్, సురేష్‌చంద్ర, బి.వి.మాధవరావు, రవీంద్ర కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలి

- 29 నుంచి మండల స్థాయిలో నిరాహార దీక్షలు ప్రారంభం
- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు

కల్లూరు: ఉపాధిహామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల కోసం ఈనెల 29 నుంచి మండల స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని వెల్లడించారు. మంగళవారం స్థానిక సూర్యనారాయణ భవన్‌లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు నాగన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అందులో భాగంగానే ఈ ఏడాది జనవరి నెల నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.530 కోట్లు, జిల్లాలో రూ.50 కోట్లు వేతనాలు పెండింగ్‌లో ఉంచారని పేర్కొన్నారు. దీంతో పనిచేసిన కూలీలు కుటుంబం గడవక అవస్థలు పడుతున్నారన్నారు. డివిజన్ కార్యదర్శి వెంకటరాముడు మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని కూలీల పెండింగ్ బిల్లులు మంజూరు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బి.సోమన్న, నాయకులు శ్రీనివాసులు, బాలమద్దిలేటి, పాణ్యం కార్యదర్శి మస్తాన్, వి.మాధవస్వామి, మల్లేష్, పక్కీరన్న, మధు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బీహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అస్సాం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అస్సాం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అస్సాం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అస్సాం
2) అస్సాం, మేఘాలయ
3) అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్





3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అస్సాంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బందార్ పంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బీహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాకి' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బీహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
   II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$
2. I. $3x^2 - 16x + 21 = 0$
   II. $6y^2 + 25y + 21 = 0$
3. I. $2x^5(x^{-2}) = 128$
   II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$
4. I. $20x^2 - 108x + 144 = 0$
   II. $25y^2 - 90y + 72 = 0$
5. I. $2x^2 + 18x + 36 = 0$
   II. $y^2 - 3y - 18 = 0$
6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
   a) 1200 b) 1000
   c) 1205 d) 1125
   e) None of these
7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
   a) 6 days b) 8.1 days
   c) 5.1 days d) 7 days
   e) None of these
8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
   a) Rs. 8000
   b) Rs. 10000 c) Rs. 12000
   d) Rs. 9000
   e) None of these





9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
   a) Rs. 15000
   b) Rs. 12500 c) Rs. 16000
   d) Rs. 12000
   e) None of these
10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
    a) 10% b) 15%
    c) 50% d) 0%
    e) 100%
11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
    a) 1000 ml b) 700 ml
    c) 300 ml d) 900 ml
    e) None of these
12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
    a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
    c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
    e) None of these
13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
    a) 2 months
    b) 5 months c) 4 months
    d) 3 months
    e) None of these
14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
    a) Rs. 600/- b) Rs. 400/-
    c) Rs. 500/- d) Rs. 540/-
    e) None of these


Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
    a) 1045 b) 941
    c) 836 d) 1254
    e) None of these
16. 3, 5, 8, 12, 17, ?, 30
    a) 25 b) 27
    c) 22 d) 24
    e) None of these
17. 1, 8, 27, 64, ?, 216, 343
    a) 145 b) 160
    c) 125 d) 180
    e) None of these
18. 4, 6, 12, ?, 90, 315, 1260
    a) 42 b) 36
    c) 24 d) 30
    e) None of these
19. 18, 21, 16, 23, 12, 25, ?
    a) 24 b) 8
    c) 14 d) 10
    e) None of these

Key & Solutions


1. I. $x^2 + 7x - 30 = 0$
   $x^2 + 10x - 3x - 30 = 0$
   $x(x + 10) - 3(x + 10) = 0$
   $x = -10, 3$
   II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
   Hence, $x < y$ ***Ans: a***
2. I. $3x^2 - 16x + 21 = 0$
   $3x^2 - 9x - 7x + 21 = 0$
   $(3x - 7)(x - 3) = 0$
   $x = 3, \frac{7}{3}$
   II. $6y^2 + 25y + 21 = 0$
   $6y^2 + 18y + 7y + 21 = 0$
   $y = -\frac{7}{6}, -3$
   Hence, $x > y$ ***Ans: b***
3. I. $2x^5(x^{-2}) = 128$
   $2x^3 = 128$
   $x = 4$
   II. $y^9 = \frac{y^{11}}{8}$
   $8 = y^2$
   $y = 2\sqrt{2}$
   Hence, $x > y$ ***Ans: b***
4. I. $20x^2 - 108x + 144 = 0$
   $20x^2 - 60x - 48x + 144 = 0$
   $20x(x - 3) - 48(x - 3) = 0$
   $x = 3, 2.4$
   II. $25y^2 - 90y + 72 = 0$
   $25y^2 - 60y - 30y + 72 = 0$
   $5y(5y - 12) - 6(5y - 12) = 0$
   $y = 2.4, 1.2$
   Hence, $x \geq y$ ***Ans: d***
5. I. $2x^2 + 18x + 36 = 0$
   $x^2 + 9x + 18 = 0$
   $x^2 + 6x + 3x + 18 = 0$
   $x(x + 6) + 3(x + 6) = 0$
   $x = -6, -3$
   II. $y^2 - 3y - 18 = 0$
   $y^2 - 6y + 3y - 18 = 0$
   $y(y - 6) + 3(y - 6) = 0$
   $y = 6, -3$
   Hence, $x \leq y$
   Ans: e
6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
   ∴ C = 1000
   ∴ Selling price
   $= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
   Ans: d
7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
   A ⇒ total work in
   3 × 4 = 12 days.
   B ⇒ $\frac{1}{6}$th work in 3days
   B ⇒ total work in
   6 × 3= 18 days
   C ⇒ half the work in 5 days
   C ⇒ total work in
   2 × 5 = 10 days
   LCM of 12, 18, 10 is 180 units
   A's 1 day's work = 15 units
   B's 1 day's work = 10 units
   C's 1 day's work = 18 units
   A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
   Remaining work = 180 – 129 = 51 units
   B completes the remaining work in 5.1 days.
   Ans: c
8. (4 years) (6 years) (5 years)
   8 × 4 + 10 × 6 + 12 × 5
   32 + 60 + 60 = 152%
   152% ⇒ 12,160
   Principle ⇒ 100%
   $= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***
9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
   ∴ 27% ⇒ 3375
   Principle ⇒ 100%
   $= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***
10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
    Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
    By substituting eq. (2) in (1)
    3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
    1.5 Ravi = 1.5 Rajesh
    Ravi = Rajesh
    Their earnings are equal.
    Ans: d
11. In 1000 ml of mixture
    Alcohol = 700 ml
    Water = 300 ml
    Let x ml of alcohol is mixed
    According to question
    $= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
    Ans: a
12. 2B, 4R, 5G, 1Y
    $P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
    $= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***
13. A : B
    3 × 4 : 5 × t
    Profit ratio = $\frac{4}{5}$
    $\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
    t = 3 months ***Ans: d***
14. Let the cost price of article A = Rs. x
    Cost price of article
    $B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
    Marked price of article
    $A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
    Marked price of article
    $B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
    According to question,
    $\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
    $\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
    ∴ x = Rs.500/- ***Ans: c***
15. 6, 7, 16, 51, 208, ?=1045, 6276
    (+1)×1, (+1)×2, (+1)×3, (+1)×4, (+1)×5, (+1)×6
    ∴ ? = (208 + 1) × 5 = 1045
    Ans: a
16. 3, 5, 8, 12, 17, ? = 23, 30
    +2, +3, +4, +5, +6, +7
    ∴ ? = 17 + 6 = 23 ***Ans: e***
17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
    $64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
    $216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
    ∴ ? = 5^3 = 125 ***Ans: c***
18. 4, 6, 12, ?=30, 90, 315, 1260
    ×1.5, ×2.0, ×2.5, ×3.0, ×3.5, ×4
    ∴ ? = 12 × 2.5 = 30
    Ans: d
19. 18, 21, 16, 23, 12, 25, ?=8
    +3, -5, +7, –11, +13, –17
    Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
    ∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?


ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.



లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





వీడని సందిగ్ధం

- ఇరిగేషన్ అధికారులతో కర్ణాటక సీఎం సమావేశం
- ఎల్లెల్సీకి నీటి విడుదలపై చర్చ
- ఆరుతడి పంటలకు నీరిచ్చే యోచన
- 28న మరోసారి సమావేశానికి నిర్ణయం
- వరిసాగుపై రైతుల్లో గందరగోళం


తుంగభద్ర డ్యాం

హొళగుంద/ఆదోని:

తుంగభద్ర డ్యాంకు నీటి చేరికలో నెలకొన్న ఒడిదుడుకులు ఎల్లెల్సీ ఆయకట్టుపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని రోజులు ఆశాజనకంగా కొనసాగిన ఇన్‌ఫ్లో ప్రస్తుతం మందగించడంతో ఆయకట్టులో వరి పంటకు సాగునీరిచ్చేందుకు బోర్డు అధికారులు తర్జనబర్జన పడుతున్నారు. ఈ పరిస్థితిలో పంటల సాగుపై దిగువ కాల్వ రైతుల్లో గందరగోళం నెలకొంది. ఇప్పటి వరకు ఏటా ఒక కారు వరి పంటతో సరిపెట్టుకుంటున్న రైతులు ఈ ఏడాది ఆరుతడి పంటలు సాగు చేయాల్సిన దుస్థితి నెలకొంది. గత సోమవారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ రాష్ట్ర నీటి పారుదల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లెల్సీకి నీటి విడుదలపై చర్చకు వచ్చింది. ప్రస్తుతం డ్యాం నీటి నిల్వలను బట్టి ఆరుతడి పంటలకు ఈ నెలాఖరు నుంచి సాగునీరిచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఆ నీటిని ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో ఇవ్వాలా .. ఇన్‌ఫ్లోను బట్టి సాధారణ పద్ధతిలో వదలాలా అనేదానిపై నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 28న మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

వాయిదాలతో సరి..

జలాశయంలో నిల్వలు ఆశాజనకంగా ఉండడంతో నీటి విడుదలపై చర్చించేందుకు ఈ నెల 15న బెంగళూరులో బోర్డు చైర్మన్ ఆర్‌కె గుప్త నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. అయితే అందులో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా 23కు వాయిదా వేశారు. సోమవారం బెంగళూరులో కర్ణాటక సీఎం నేతృత్వంలో బోర్డు మరోసారి సమావేశమైనా నీటి విడుదలపై స్పష్టతనివ్వ లేదు. తుది నిర్ణయాన్ని తీసుకోవడానికి 28న సమావేశం కావాలని తీర్మానిస్తూనే వచ్చే నెల 1నుంచి ఎల్లెల్సీకి ఆరతడి పంటలకు నీరు విడుదల చేసేందుకు ఇబ్బంది లేదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దిగువ కాలువ కింద ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజక వర్గాల పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు 49వేల ఎకరాల ఆయకట్టుంది. ఇందులో గత ఏడాది 24వేల ఎకరాలకు సాగునీరిచ్చారు. ప్రస్తుతం జలాశయంలో గత ఏడాది ఇదే సమయానికి కంటే ఒక టీఎంసీ ఎక్కువగా 53.7 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 4,327 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో దిగువ కాలువ రైతులు నీటి విడుదలపై ఆశలు పెంచుకున్నారు. అయితే ఇప్పటికే వరి సాగుకు అదను దాటిపోవడంతో ఆరుతడి పంటల సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నా బోర్డు అధికారులు నీటి విడుదలపై స్పష్టత ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తరువాత ఇప్పటికే మూడు సార్లు బోర్డు సమావేశం జరిగింది. సమావేశం జరిగిన ప్రతిసారి తుది నిర్ణయం కోసం మరోసారి సమావేశం నిర్వహించాలని తీర్మానిస్తున్నారు. ఇలా సమావేశాలతోనే పుణ్యకాలం గడిచిపోతే పంట పొలాలు బీళ్లుగా పెట్టుకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు నీరిస్తారో లేదో తేల్చేస్తే తాము ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకుంటామని చెబుతున్నారు.

80 టీఎంసీలకు చేరితే వరికి నీరు..

వర్షాలు కురిసి డ్యాం నిల్వలు 80 టీఎంసీలు దాటితే తప్ప వరి సాగుకు నీరిచ్చే అవకాశం లేదు. అయితే నెల రోజులుగా డ్యాంకు ఇన్‌ఫ్లో 10 వేల క్యూసెక్కులకు దాటడం లేదు. ప్రస్తుతం డ్యాంలో 1618.31 అడుగుల వద్ద 53.77 టీఎంసీల నీరుంది. ఈ పరిస్థితిలో ఆరుతడి పంటలకు అది కూడా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేసే దిశగా యోచిస్తున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే డ్యాం చరిత్రలో ఈ పరిస్థితి రావడం ఇదే మొదటిసారి.

ఎల్లెల్సీలో 431 క్యూసెక్కుల ప్రవాహం

ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం ఎల్లెల్సీకి నీటిని విడుదల చేశారు. ఈ నీరు మంగళవారం సాయంత్రం హొళగుంద సెక్షన్‌లోని 181కి.మీ. వద్ద 431 క్యూసెక్కులు, 250 కి.మీ. వద్ద 391 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది.

శివచతుసప్తాహ భజనలకు పూర్ణాహుతి


పూజల్లో ఈఓ నారాయణభరత్ గుప్త

శ్రీశైలం: క్షేత్రంలో శ్రావణమాసారంభం సందర్భంగా జూలై 24న ప్రారంభమైన శివచతుసప్తాహ భజనలు మంగళవారం ముగిశాయి. లోకకల్యాణార్థం ఏటా శ్రావణమాసంలో ఈ అఖండ శివనామ సంకీర్తన దేవస్థానం నిర్వహిస్తుంది. ముగింపులో భాగంగా మంగళవారం పూర్ణాహుతి ద్రవ్యాలను పూజించి వాటిని హోమగుండానికి సమర్పించారు.

వైఎస్‌ఆర్‌సీపీ కాల్ సెంటర్ ప్రారంభం

సాక్షి బృందం, నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రత్యేక కాల్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఓటు వేయడంలో ఇబ్బందులు కలిగినా, ఎవరైనా అడ్డుకున్నా, ఓటరు హక్కులను భంగం కలిగించినా, మరే ఇతర సమస్యలు ఎదురైనా 79812 30095, 79814 29455 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించింది.ఈ ఫిర్యాదులను కాల్ సెంటర్‌లో నమోదు చేసుకుని.. ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొంది.

క్రీడా స్ఫూర్తి చాటండి

- జిల్లా క్రీడల అభివృద్ధికారి పిలుపు
- జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

కర్నూలు(టౌన్) : పోటీలు ఏవైనా క్రీడాస్ఫూర్తి చాటాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈనెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏదో ఒక క్రీడను ఎంచుకుని అందులో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అనంతరం వాలీబాల్, ఖో–ఖో, షటిల్ బాడ్మింటన్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. వాలీబాల్ క్రీడలో రవీంద్ర హైస్కూల్, దేవనకొండ మండలం కుంకునూరు జెడ్పీహెచ్‌ఎస్, కర్నూలు షరీన్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్ జట్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఖో–ఖో క్రీడాంశంలో కేశవరెడ్డి స్కూల్(నెరవాడ, పాణ్యం), ఇండస్ స్కూల్(కర్నూలు), ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్(కర్నూలు) వరుస స్థానాల్లో గెలిచాయి. షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ విన్నర్స్‌గా బాలుర విభాగంలో తనయ్, బాలికల విభాగంలో ఫరీహ, రన్నర్స్‌గా బాలుర విభాగంలో ఆసిఫ్, బాలికల విభాగంలో హరిణి, డబుల్స్ విన్నర్స్‌గా బాలుర విభాగంలో అభినవ్–తనయ్, బాలికల విభాగంలో ఫరీహ–అమ్ము, రన్నర్స్‌గా బాలుర విభాగంలో ఆసిఫ్–అదీబ్, బాలికల విభాగంలో హరిణి–మీహవ నిలిచారు. హ్యాండ్‌బాల్ పోటీలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల(కర్నూలు), ఇండస్ స్కూల్ , దిన్నెదేవరపాడు పాఠశాల వరుస స్థానాల్లో విజయం సాధించాయి.

నంద్యాల డీఎస్పీగా మళ్లీ నేనే.!

- ప్రభుత్వ సిమ్‌ను తన దగ్గరే ఉంచుకున్న గోపాలకృష్ణ
- ఎన్నికల కమిషన్‌కు చేరిన ఫిర్యాదు

కర్నూలు: నంద్యాల డీఎస్పీగా మళ్లీ తానే వస్తానంటూ గోపాలకృష్ణ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రభుత్వం కేటాయించిన సెల్ సిమ్ కూడా తన దగ్గరే ఉంచుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ గోపాలకృష్ణపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఎన్నికల కమిషన్ స్పందించి ఆయనను విధుల నుంచి తప్పించి ఓఎస్‌డీ రవి ప్రకాశ్‌కు ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించింది. అయితే తనను బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించలేదని, ఎన్నికలు పూర్తి కాగానే నంద్యాల డీఎస్పీగా తానే వస్తానంటూ ఆయన ప్రచారం చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్‌కు ఆయనపై మరోసారి ఫిర్యాదు చేరింది. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని పోలీసు శాఖలో చర్చ జరుగుతోంది.

వినాయకులు వస్తున్నారు...



జిల్లాలో వినాయక విగ్రహాలు సందడి చేస్తున్నాయి. ఈ నెల 25న పండగ ఉండడంతో గణనాథుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కర్నూలు నగరంలోని విక్రయ కేంద్రాల్లో సూక్ష్మ లంబోదరులు, భారీ గణేశులు.. విభిన్న రూపాల్లో దర్శనమిస్తున్నారు. విగ్రహ పరిమాణాన్ని అనుసరించి ధర నిర్ణయిస్తున్నారు. క్రేన్ల సాయంతో కొనుగోలు చేసిన విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కర్నూలు

వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం



విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు..





వివిధ ఆకృతుల్లో విఘ్నేశ్వరులు



కొనుగోళ్లు జరుపుతూ..

నల్లమలలో జింకలు జిగేల్



- అరుదైన కణితి
- అందమైన పొడదుప్పి
- భలే భలే బుర్ర జింక
- వేగంగా పరిగెత్తే కృష్ణజింక
- పెరుగుతున్న మనుబోతుల సంఖ్య
- సందడి చేస్తున్న కొండ గొర్రె

ఆత్మకూరు రూరల్: జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు అయిన నల్లమలలో జింకలు జిగేల్ మంటున్నాయి. వీటిలో విభిన్న రకాలు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. సుమారు 150 నుంచి 350 కేజీల బరువుండే భారీ కణితి(సాంబార్ డీర్) నుంచి కేవలం 5 కేజిలలోపు బరువుండే కూర పంది (మౌస్ డీర్) వరకు నల్లమలలో కనిపిస్తున్నాయి. మొత్తం ఆరు రకాల జింక జాతులు ఇక్కడ జీవిస్తున్నాయి.

కణితి (సాంబార్ డీర్)



నల్లమల అడవుల్లో కనిపించే భారీ జింక జాతి. వీటినే హిందీలో సాంబార్ అని ఇంగ్లిషులో సాంబార్ డీర్ అని పిలుస్తారు.యూరప్‌లోను ధృవ ప్రాంతాల్లో కనిపించే శాగ్‌ల తరహాలో కణుతులు కనిపిస్తాయి. భారీ శరీరంతో పాటు కొమ్మలుగా విస్తరించి ఉండే పొడవాటి కొమ్ములు(మగవాటికి మాత్రమే కొమ్ములు ఉంటాయి) కలిగి ఉండడం వీటి ప్రత్యేకత. రాయల్ బెంగాల్ టైగర్.. కణితిని అత్యంత ప్రీతిపాత్రమైన ఆహారంగా భావిస్తుంది.అనుకూల పరిస్థితులలో 28 సంవత్సరాల వరకు జీవించే ఈ జింక సాధారణ పరిస్థితుల్లో అడవుల్లో మాత్రం 12 ఏళ్లకు మించి జీవించ లేవు. రెడ్ డాటా బుక్‌లో నమోదైన అంతరించే పోయే జాతులలో కణతి కూడా ఒకటి. సాధారణంగా మగ కణుతులు ఒంటరిగా ఉంటాయి. ఆడ జంతువులు మాత్రం సమూహాలలో జీవిస్తాయి. ఆడ జింకలను ఆకర్షించడానికి మగ కణుతులు చాలా దూరం వినిపించేలా గట్టిగా ఒక రకమైన స్వరంతో అరుస్తాయి.పెద్దపులి ఆహారంలో 60శాతం కణుతులే ఉండడం విశేషం. అందుకే నల్లమల పులులకు చక్కటి ఆవాసమైంది.


కూరపంది (మౌస్‌డీర్)


పరిమాణంలో అతి చిన్నది కూరపంది. దట్టమైన అడవుల్లో అదీ పర్వత ప్రాంతాలలో మాత్రమే కనిపించే కూర పందిని ఆగ్లంలో మౌస్‌డీర్ అని కూడా పిలుస్తారు. నల్లమలలోని గుండ్లబ్రహ్మేశ్వరం, పెచ్చెర్వు, రుద్రకోడు తదితర ప్రాంతాల్లో ఈ జింక కనిపిస్తుంది. చూడడానికి కాస్త పందిని పోలి ఉండే ఈ జింకను గ్రామీణులు కూరపంది, బుర్ర జింక అనికూడా పిలుస్తారు. పరిమాణంలో కుందేలు కంటే ఎక్కువ , జింకకు తక్కువగా ఉండే కూర పంది ఎక్కువ అంటే 8 కేజిల వరకు బరువు ఉంటుంది.



పొడదుప్పి(స్పాటెడ్ డీర్)

తన చర్మంపై ఉన్న మచ్చల వల్ల అత్యంత అందమైన జింకగా కవుల కలాల ద్వారా కావ్య గౌరవం పొందినది పొడదుప్పి. హిందీలో చీతల్ గాను, ఇంగ్లిషులో స్పాటోడ్ డీర్ , అక్సిస్ డీర్‌గా దీనిని పిలుస్తారు.భారత ఉప ఖండపు జింకగా పేరొందిన పొడదుప్పిని కొంత మంది బహుమతుల రూపంలో తీసుకొని వెళ్లడంతో అమెరికా, ఆస్ట్రేలియాలో కూడా కనిపిస్తోంది. నల్లమల అడవులు, పశ్చిమ కనుమలు పొడదుప్పుకు చక్కటి ఆవాస ప్రాంతాలుగా ఉన్నాయి. మగ దుప్పికి మాత్రం 12 ఇంచు వరకు పెరిగే కొమ్ములుంటాయి. మగదుప్పులు భారీగా ఉండగా..వాటితో పోలిస్తే ఆడ దుప్పులు పరిమాణంలో తక్కువగా కనిపిస్తాయి. ఇవి 35నుంచి 75 కేజిల వరకు బరువు ఉంటాయి. బంగారు వర్ణపు ఛాయ, దానిపై తెల్లటి మచ్చలు కలిగిన చర్మం దుప్పికి శత్రువుగా మారింది. అందమైన చర్మం కోసం ఇవి వేటగాళ్ల బారిన పడుతుంటాయి.






కొండ గొర్రె

పచ్చదనం కలిగిన ఆవాసాల్లో మాత్రమే కనిపించే జింక జాతి జంతువు కొండ గొర్రె. అటవీ సంరక్షణ బాగుందని చెప్పడానికి కొండ గుర్తు కొండ గొర్రె సంతతి పెరగడం. సాధారణ కృష్ణ జింక కంటే ఇది కొంచెం ఎత్తు ఉంటుంది. దీని శరీరం మొత్తం పసుపు వర్ణంతో ఉంటుంది. మగ కొండ గొర్రెలకు మేకలకున్నట్లు సన్నటి పదును తేలిన రెండు కొమ్ములు నిటారుగాను, వాటికి కొంచెం ముందు మరో రెండు కొమ్ములు చిన్నగాను ఉంటాయి. నల్లమల అడవుల్లోని కోర్ ఏరియాలన్నింటిలోను కొండ గొర్రె జీవిస్తోంది. ఇటీవల అటవీ సంరక్షణ పెరగడంతో అడవుల్లో పచ్చదనం కూడా పెరిగింది. దీంతో అటవీ అంచుల్లో ఇవి జంటలుగా జీవిస్తున్నాయి.


మనిమేగం (నీల్‌గాయ్)



నల్లమల అటవీ సమీప మైదానాల్లోను, కోర్ ప్రాంతానికి ఇవతల పొదలతో కూడి ఉండే అడవుల్లోను నివసించే భారీ వన్యప్రాణి మనిమేగం. దీన్ని నీల్ గాయ్ అని, బ్లూబుల్ అని కూడా పిలుస్తారు. నల్లమల అడవుల్లో ఆత్మకూరు అటవీ డివిజన్‌లోను, నంద్యాల అటవీ డివిజన్‌లో కూడా మనిమేగాలు విస్తారంగా కనిపిస్తాయి. నిజానికి మనిమేగాల సంఖ్య పెరగడమంటే అటవీ ప్రాంతం తరిగి పోవడమన్న ఒక జనాంతికం ప్రచారంలో ఉంది. అడవులు నరికివేతకు గురై మైదాన ప్రాంతం పెరిగితే అది మనిమేగాల అవాసానికి అనుకూలంగా ఉంటుందని అర్థం. సుమారు 4.50 అడుగుల ఎత్తు పెరిగే భారీ జంతువు మనిమేగం. మగ మనిమేగాలకు ఆవువలె నిటారుగా పెరిగే కొమ్ములుంటాయి. యవ్వన దశలో ఉన్న మనిమేగాల చర్మం పూర్తిగా నలుపురంగులో ఉంటుంది. అందుకే దీన్ని నల్లపోతు, మనుబోతు అని కూడా పిలుస్తారు. ఈ జంతువు బరువు 300 నుంచి 500 కేజిల వరకు ఉంటుంది.

కృష్ణ జింక(బ్లాక్‌బక్)..

సాధారణ జనం జింక అని పిలుచుకునేదే ఇది. నిటారుగా పురితిరిగి కనిపించే పొడవైన కొమ్ములతో ఈ అందమైన జింకను రాష్ట్ర ప్రభుత్వం అధికార జంతువుగా ప్రకటించింది. అటవీ సమీప మైదానాలల్లో విస్తారంగా కనిపించే కృష్ణ జింకలు మందలు మందలుగా జీవిస్తాయి. మగ వాటికి మాత్రమే కొమ్ములుంటాయి. యవ్వనంలో ఉన్న మగ కృష్ణ జింక చర్మం నలుపురంగులో ఉంటుంది. ఆడ, చిన్న వయసు జింకలు సాధారణంగా పసుపు వర్ణంలో ఉంటాయి. భారత ఉపఖండం అంతా విస్తరించి ఉన్న కృష్ణ జింకలు నల్లమల అడవులను ఆనుకుని ఉన్న మైదానాల్లోను, పశ్చిమ కర్నూలు జిల్లాలోని పలు మండలాల్లో, రోళ్లపాడు బట్టమేక పక్షి అభయారణ్యంలోను విస్తారంగా నివసిస్తున్నాయి. ఈ జింకలు 33 ఇంచుల ఎత్తు పెరుగుతాయి. వీటి కొమ్ములు 30 ఇంచుల వరకు ఉంటాయి. మగ జింకలు 50 కేజిల వరకు బరువుండగా, ఆడజింకలు మాత్రం 20 కేజీలోపు బరువు ఉంటాయి. హిందూ ధర్మంలో జింకలకు స్థానముంది. అందుకే భారత దేశంలో చాలా చోట్ల కృష్ణ జింకలను వధించడం పాపంగా భావిస్తారు. కృష్ణ జింకలతో సమాన వేగంగా పరిగెత్తగలిగే మాంసాహార జంతువు ఆసియా చిరుత మాత్రమే.



మట్టి గణపయ్య.. గట్టి మేలయ్యా!

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో పర్యావరణానికి హాని
- నీటి కాలుష్యంతో పెరుగుతున్న వ్యాధులు
- ఏటా పెరుగుతున్న మట్టి విగ్రహాలు



కర్నూలు(హాస్పిటల్): వినాయక చవితి అంటే మనకు గుర్తుకు వచ్చేది భారీ గణనాథులు. అనంతరం నీటిలో నిమజ్జనం. ప్రకృతి సిద్ధంగా నిర్వహించాల్సిన ఈ పండుగ క్రమేణా రసాయనాల మేళవింపు కారణంగా విష తుల్యంగా మారుతోంది. ఇది వాయువు, నీటి కాలుష్యానికి గురిచేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తోంది. మట్టి వినాయకులతో పండగ చేసుకుంటే గట్టి మేలు కలుగుతుందనేది విజ్ఞుల అభిప్రాయం.

సమైక్యాంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా వినాయక చవితి పండుగ జరిగేది. అయితే రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పండుగ ఘనంగా జరిగేది మాత్రం కర్నూలు నగరమంటే అతిశయోక్తి కాదు. ప్రతి సంవత్సరం చిన్నా, పెద్దా విగ్రహాలు కలిసి 10వేలకు పైగానే దాటుతోంది. జిల్లాలో కర్నూలు తర్వాత ఆదోనిలో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం, 9 రోజుల పాటు ఘనంగా నవరాత్రుల పూజలు ఆచరించడం, 10వ రోజున ఘనంగా నదుల్లో, కాలువల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వీధుల్లో నెలకొల్పే విగ్రహాలతో పాటు ఇళ్లల్లోనూ వేలాది సంఖ్యలో బుజ్జి బుజ్జి గణపయ్యలు కొలువు దీరుతున్నారు. ప్రారంభంలో విగ్రహాల తయారికి బంకమన్ను, ఖనిజ పొడులు, చెట్ల నుంచి సేకరించిన రంగు పదార్థాలు వాడేవారు. వీటితో కాలుష్య సమస్యలు ఉండేవి కావు. కానీ ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ మట్టికి బదులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వివిధ సింథటిక్ పెయింట్స్ వాడకం విపరీతంగా పెరిగింది. ఈ కారణంగా కాలుష్యం పెరగడమే గాక జీవవైవిధ్యానికి విపత్తుగా, పెనుముప్పుగా అవతరించింది.

పర్యావరణ ప్రేమికులుగా మారుతున్న ప్రజలు

ఇటీవల కాలంలో పర్యావరణ పరిరక్షకులు, సామాజిక కార్యకర్తలు, ముఖ్యంగా ప్రసార మాధ్యమాలు చేస్తున్న విస్తృత ప్రసారం కారణంగా ప్రజలు సైతం పర్యావరణహితంగా ఆలోచించడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో మట్టి వినాయక విగ్రహాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్నాయి. సహజసిద్ధమైన రాగులను చెట్ల నుంచి సంగ్రహించి వాడే విధానానికి నాంది పలికారు. కర్నూలు నగరంలోని పలు చోట్ల భారీ విగ్రహాల స్థానంలో చిన్న పరిమాణంలో మట్టివిగ్రహాలు వెలుస్తున్నాయి. ఇళ్లల్లోనూ అధిక సంఖ్యలో మట్టి విగ్రహాలను పూజించేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నష్టం

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికారక రసాయనాలు ఉంటాయి. విగ్రహాల అలంకరణకు ప్లాస్టిక్, థర్మాకోల్ వంటి వస్తువులు వాడటం వల్ల కూడా జలవనరులు కలుషితమవుతున్నాయి. జల వనరుల కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు వస్తాయి. కాలుష్యమైన నీటి వల్ల భూములు నిస్సారంగా మారుతాయి. చెరువులు, కాలువల్లో పూడిక పెరిగిపోయి జల ప్రవాహాలకు అడ్డంకిగా మారుతున్నాయి.

కృత్రిమ రంగులతో కాలుష్యం

కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, అర్సెనిక్, తగరం, కర్బన్ వంటి రసాయనాలు ఉండటం వల్ల జల వనరులు కలుషితమవుతున్నాయి. మన కంటికి నచ్చే రంగులను సృష్టించడానికి వివిధ పిగ్మెంట్స్‌ను వాడతారు. వాటికి తోడు సేంద్రియ ద్రవాలను సాల్వెంట్స్‌గా వాడతారు. అంతేగాక రంగు ప్రకాశిస్తూ అందంగా కనిపించేందుకు ఇతర అదనపు పదార్థాలు(పాలిమర్స్) వినియోగిస్తారు. ఈ విధంగా తయారైన పెయింట్స్ ఆవిరై ఎండిపోతున్న క్రమంలో విడుదలయ్యే వాయువులు వాతావరణ కాలుష్యాన్ని, జల, వాయుకాలుష్యాన్ని కలిగిస్తాయి. జీవరాశికి, అనారోగ్య సమస్యలు కలిగిస్తున్నాయి.


ప్రకృతిసిద్ధంగా, ఆధ్యాత్మికతకు దగ్గరగా జరపాలి



ఆడంబరానికి దూరంగా, ఆధ్యాత్మితకు దగ్గరగా పర్యావరణహితంగా, ప్రకృతిని పరిరక్షించుకుంటూ వినాయకచవితి పండుగను జరుపుకోవాలి. ప్లాస్టిక్ బ్యాగ్‌ల వినియోగం తగ్గించి పేపర్‌బ్యాగ్‌లను వాడాలి. ప్రతి ఇంటిలో మట్టి/బంకమట్టితో తయారైన వినాయకున్ని ప్రతిష్టించాలి. ఈ మేరకు జన విజ్ఞాన వేదిక సైతం ప్రజలను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

– కె. విజయకుమార్, సైన్స్ ఉపాధ్యాయుడు, జేవీవీ నాయకుడు

పర్యావరణానికి అనుకూలంగా పండుగ



వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు మనమందరమూ సమష్టిగా కృషి చేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చు. సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నమే గాక ఖర్చులేనిది కూడా. ఈ విధానంలో పండుగ జరుపుకోవడం వల్ల జలకాలుష్యాన్ని తగ్గించవచ్చు. చెరువులు, సరస్సులు, ఇతర జలాశయాలు భూమిపై జీవరాశులకు ముఖ్యమైన జీవనాధారం. వాటి రక్షణ, సంరక్షణ బాధ్యత మనందరిదీ. పర్యావరణ అనుకూలంగా ప్రతి ఒక్కరూ వినాయక చవితిని జరుపుకోవాలి.

– టి. రాజేంద్రరెడ్డి. కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసర్